# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 187 | బుధవారం 02-7-2025 | పేజీలు : 12 | వెల-3




## జనంతో సీఎం!

బాగా చదువుకోండి : పీ4లో దత్తత ఇస్తున్న అమ్మాయిలతో సీఎం

మలకపల్లిలో జనంతో మమేకం

పీ4లో ఇద్దరు అమ్మాయిల దత్తత

కొవ్వూరుకు వరాల జల్లు సీఎంను చూసేందుకు జనం క్యూ

చీఫ్ బ్యూరో జూలై 1 పల్లె వెలుగు

సీఎం చంద్రబాబు గేర్ మార్చారు.. జనంలోనే ఉంటున్నారు.. జనం బాధలు వింటున్నారు..అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారు.. మీకు నేనున్నానంటూ పేదలకు భరోసాగా నిలుస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో మంగళవారం మార్గదర్శులు, బంగారు కుటుంబాల పేర జరిగిన ప్రజావేదిక కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. తాళ్లపూడి గ్రామానికే కాదు.. మండలానికే సీఎం రావడం ఇదే మొదటిసారి. దీంతో ఆ చిన్న గ్రామం మురిసిపోయింది. సీఎం చంద్రబాబును చూడాలని సగం ఊరు ఉదయం 9 గంటలకే సభకు చేరుకోగా.. మిగతావారు ఇంటి బయట వేచి చూశారు. వీరిలో ఎక్కువగా మహిళలే ఉన్నా రు. సీఎం చంద్రబాబు మలకపల్లి ప్రజల కోసమే తాను వచ్చానని చెప్పడంతో మలకపల్లి మరింత మురిసిపోయింది. ముందుగా చర్మకారుడు పోసి బాబు ఇంటికి నేరుగా వెల్లి రూ.4 వేలు పింఛన్ అందజేశారు.అతను తయారుచేసే చెప్పులు, టోపీ లు చూశారు.



## జగన్ క్వాష్ పిటిషన్ పై నేడు విచారణ

రెంటపాళ్ల కేసులో జగన్ పిటిషన్‌పై నేడు హైకోర్టులో విచారణ

రాజకీయ ప్రతీకారంతోనే కేసు పెట్టారని జగన్ ఆరోపణ

కేసు కొట్టివేయాలంటూ హైకోర్టులో పిటిషన్



వైసీపీ అధినేత జగన్ పై నమోదైన రెంటపాళ్ల కేసుకు సంబంధించి

## కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు షాక్..



## జీవో–110 అమలు చేయాలి




### లోకేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న గెస్ట్‌ఫ్యాకల్టీ

రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీస్ (ఆర్జీ యూకేటీ) పరిధిలో నాలుగు ట్రిపుల్ క్యాంపస్‌ల్లో చేస్తున్న తమను కాంట్రాక్ట్ అధ్యాపకులుగా గుర్తించాలని ట్రిపుల్ ఐటీ గెస్ట్ ఫ్యాకల్టీ అధ్యాపకులు కోరారు. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను మంగళవారం అమరావతిలో రెడ్డి లక్ష్మణ్‌నాయుడు, పి.నవీన్, వై.నారాయణరావు, నజీర్, లోక్‌నాథ్ తదితరులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018లో కాంట్రాక్ట్ అధ్యాపకులుగా నియమించేందుకు ప్రకటన ఇచ్చి, గెస్ట్ ఫ్యాకల్టీగా కొనసాగిస్తున్నారన్నారు. అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నామని చెప్పారు. కాంట్రాక్ట్ అధ్యాపకులతో సమానంగా పనిచేస్తున్నా తమకు రూ.25 వేలు చెల్లిస్తున్నారని చెప్పారు. జీవో – 110ను అమలుచేసి నెలకు రూ.39,000 జీతం చెల్లించాలని కోరారు. ఆర్జీయూకేటీ పరిధిలో 44 మంది గెస్ట్ ఫ్యాకల్టీ పనిచేస్తున్నారని తెలిపారు.

### సింగయ్య మృతి కేసులో తదుపరి చర్యలు నిలుపుదల





## కాకినాడలో వైసీపీ నేత భూదోపిడీ

కోట్ల విలువైన భూమిపై కన్ను

కలెక్టరేట్‌లోని రికార్డులే మార్చేశారు

సామాన్యుల పట్టా భూములు నొక్కేశారు

అసలు యజమానుల స్థానంలో బినామీల పేర్లు

నాడే నిర్ధారించిన జాయింట్ కలెక్టర్

నేడూ ప్రభుత్వ పెద్దలకు బాధితుల ఫిర్యాదు

'దిద్దుడు' నిర్ధారించినా చర్యలు శూన్యం

అండగా టీడీపీ నేత, ఆయన కుమారుడు

అది కాకినాడలోని సూర్యారావుపేట ప్రాంతం! బీచ్‌తోపాటు పలు పరిశ్రమలు అక్కడే ఉన్నాయి. వైసీపీ హయాంలో రకరకాల అక్రమాల ఆరోపణలు ఎదుర్కొన్న... నోటి దురుసు నేతగా పేరున్న ఒక నాయకుడి కన్ను అక్కడి భూములపై పడింది! అవేమీ... ప్రభుత్వ, పోరంబోకు భూములు కావు! పక్కాగా... పట్టా భూములు! బహిరంగ విలువ పక్కనపెడితే... రిజిస్ట్రేషన్ విలువ కోట్లలో ఉంది. వాటి యాజమాన్య పత్రాలు ట్యాంపర్ (తారుమారు) చేసేసి... ఆ భూములను ఎంచక్కా నొక్కేశారు. నిజానికి... సదరు వైసీపీ కీలక నేత సూర్యారావుపేటలో తన బినామీ పేరిట రెండున్నర ఎకరాల భూమిని దక్కించుకున్నారు. అంతటితో ఆయన ఆశ తీరలేదు. ఆ భూమి చుట్టూ... నాలుగు సర్వే నంబర్ల పరిధిలో ఉన్న మరో 9 ఎకరాలపైనా ఆయన కన్నుపడింది. నయానో, భయానో ఆ భూమి దక్కించుకునేందుకు ఆయన చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.



## కాంగ్రెస్ నేతలకు బీజేపీ అధ్యక్షుడిపై వ్యాఖ్యలు చేసే అర్హత లేదు: కిషన్‌రెడ్డి

మీరనుకుంటున్నట్లు సౌమ్యుణ్ని కాను..

విద్యార్థుల కోసం 14 సార్లు జైలుకు వెళ్లొచ్చా

కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు సవాల్

పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పనిచేయాలని శ్రేణులకు పిలుపు

రాంచందర్‌రావు మిస్సైల్.. ఆయన చరిత్ర వింటే కన్నీళ్లొస్తాయ్: బండి సంజయ్

అందరి ఆమోదంతో రాంచందర్‌రావు ఎన్నిక: ఎంపీ ఈటల రాజేందర్

విద్యార్థులు, న్యాయవాదుల కోసం గతంలో పోరాటాలు చేశానని.. ఇప్పుడు రాష్ట్ర ప్రజల కోసం పోరాటం చేస్తానని రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. దూకుడంటే చొక్కా గుండీలు విప్పడం కాదని, నమ్మిన సిద్ధాంతం కోసం త్యాగాలు చేయడమని చెప్పారు. "మీరు అనుకుంటున్నట్లు నేను సౌమ్యుణ్ని కాను. ఉస్మానియా క్యాంపస్‌లో ఉన్నప్పుడు విద్యార్థుల కోసం 14 సార్లు జైలుకు వెళ్లొచ్చా. పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నా. జితేందర్‌రెడ్డిని హత్య చేసిన నక్సలైట్లను అరెస్టు చేయాలని నాడు అసెంబ్లీ ముందు ధర్నా చేశా. అప్పుడే లాఠీచార్జిలో నా చెయ్యి విరిగింది. సోషల్ మీడియాలో ట్రోల్ చెయ్యడం కాదు.. దమ్ముంటే ఎదురుగా వచ్చి పోరాడాలి" అని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు రాంచందర్‌రావు సవాలు విసిరారు. ఆ పార్టీల నేతలకు దమ్ము లేదు కాబట్టే పేరు లేని పేపర్లు పెట్టి, సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేస్తున్నారని

# కాంగ్రెస్ నేతలకు బీజేపీ అధ్యక్షుడిపై వ్యాఖ్యలు చేసే అర్హత లేదు: కిషన్‌రెడ్డి

ఆరోపించారు. తప్పుడు ప్రచారం చేసిన వారిపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తప్పుడు వార్తల ప్రచారం కోసం సోషల్ మీడియా యూనివర్సిటీలే పెట్టుకున్నాయని ధ్వజమెత్తారు. మంగళవారం మన్నెగూడలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే రాంచందర్‌రావుకు నియామక పత్రం అందజేశారు. ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. అనంతరం పార్టీ అధ్యక్షుడి హోదాలో రాంచందర్‌రావు తొలి ప్రసంగం చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తేనే ప్రజాస్వామ్య, వికసిత తెలంగాణ సాధ్యమని అన్నారు. బీజేపీ అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలాన్ని పెంచుకుందామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీలో అందరితో చర్చించి తీసుకున్న నిర్ణయాలనే అమలు చేస్తామని చెప్పారు. నాడు నక్సలైట్లకు ఎదురొడ్డి పోరాడడం వల్లే నేడు ఓయూ, కేయూలు ఏబీవీపీకి అడ్డాలుగా ఉన్నాయని తెలిపారు. గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరవేయాలంటే ప్రతి కార్యకర్తా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, న్యాయవాదుల కోసం గతంలో పోరాటాలు చేశానని.. ఇప్పుడు రాష్ట్ర ప్రజల కోసం పోరాటం చేస్తానని రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. దూకుడంటే చొక్కా గుండీలు విప్పడం కాదని, నమ్మిన సిద్ధాంతం కోసం త్యాగాలు చేయడమని చెప్పారు. "మీరు అనుకుంటున్నట్లు నేను సౌమ్యుణ్ని కాను. ఉస్మానియా క్యాంప్‌సలో ఉన్నప్పుడు విద్యార్థుల కోసం 14 సార్లు జైలుకు వెళ్లొచ్చా. పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నా. జితేందర్‌రెడ్డిని హత్య చేసిన నక్సలైట్లను అరెస్టు చేయాలని నాడు అసెంబ్లీ ముందు ధర్నా చేశా. అప్పుడే లాఠీచార్జిలో నా చెయ్యి విరిగింది. సోషల్ మీడియాలో ట్రోల్ చెయ్యడం కాదు.. దమ్ముంటే ఎదురుగా వచ్చి పోరాడాలి" అని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు రాంచందర్‌రావు సవాలు విసిరారు. ఆ పార్టీల నేతలకు దమ్ము లేదు కాబట్టే పేరు లేని పేపర్లు పెట్టి, సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేస్తున్నారని ఆరోపించారు. తప్పుడు ప్రచారం చేసిన వారిపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తప్పుడు వార్తల ప్రచారం కోసం సోషల్ మీడియా యూనివర్సిటీలే పెట్టుకున్నాయని ధ్వజమెత్తారు. మంగళవారం మన్నెగూడలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే రాంచందర్‌రావుకు నియామక పత్రం అందజేశారు. ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. అనంతరం పార్టీ అధ్యక్షుడి హోదాలో రాంచందర్‌రావు తొలి ప్రసంగం చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తేనే ప్రజాస్వామ్య, వికసిత తెలంగాణ సాధ్యమని అన్నారు. బీజేపీ అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలాన్ని పెంచుకుందామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీలో అందరితో చర్చించి తీసుకున్న నిర్ణయాలనే అమలు చేస్తామని చెప్పారు. నాడు నక్సలైట్లకు ఎదురొడ్డి పోరాడడం వల్లే నేడు ఓయూ, కేయూలు ఏబీవీపీకి అడ్డాలుగా ఉన్నాయని తెలిపారు. గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరవేయాలంటే ప్రతి కార్యకర్తా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

**కార్యకర్తలే అధ్యక్షులు..** పేరుకే తాను అధ్యక్షుడినైనా అసలు అధ్యక్షులు కార్యకర్తలేనని రాంచందర్‌రావు చెప్పారు. 'నాకు రాష్ట్ర అధ్యక్ష పదవి రావడం ప్రతి కార్యకర్తకు గర్వకారణం. కార్యకర్తలే బీజేపీకి నిజమైన సారథులు' అని అన్నారు. 'క్రమశిక్షణ, సిద్ధాంతాల పట్ల నిబద్ధతతోనే ఈ స్థాయికి వచ్చాం. ఇప్పుడు మనందరి లక్ష్యం.. రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే' అని రాంచందర్‌రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తాను యువమోర్చా కార్యకర్తగా ఉన్నప్పుడు నల్లగొండ జిల్లాలో సభ్యత్వ నమోదు కోసం సైకిల్‌పై వెళ్లేవాళ్లమని, పార్టీ కోసం కష్టపడి పనిచేశామని చెప్పారు. బీజేపీ అనేది శ్రేణులు, ప్రజలు, సిద్ధాంతం ఆధారంగా పనిచేసే పార్టీ అని తెలిపారు. పార్టీలో కొత్త, పాత అనే తేడా ఉండదన్నారు. అందరూ కలిసి బీజేపీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు.

**పోటీపడి దోచుకుంటున్నారు: కిషన్‌రెడ్డి** రాష్ట్రంలో మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పోటీపడి దోచుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణకు బీజేపీ ఏం చేసిందంటూ ప్రతి అడ్డమైనోడు మాట్లాడుతున్నాడని పరోక్షంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలపై నిప్పులు చెరిగారు. కొంతమంది సన్నాసులు చేసే ఆరోపణలకు తాము సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని, ప్రజలకు మాత్రమే జవాబుదారీగా ఉంటామని స్పష్టం చేశారు. గత 11 ఏళ్లలో మోదీ ప్రభుత్వం, తెలంగాణలో రూ.12 లక్షల కోట్లు ఖర్చు చేసిందని, దీనిపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని కాంగ్రెస్, బీఆర్ఎసకు సవాల్ చేశారు. కేసీఆర్ కుటుంబం, రాహుల్ కుటుంబం, సీఎం రేవంత్ తెలంగాణను దోచుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలకు బీజేపీ అధ్యక్షుడిపై వ్యాఖ్యలు చేసే అర్హత లేదని కిషన్‌రెడ్డి అన్నారు.

# కాకినాడలో వైసీపీ నేత భూదోపిడీ

దీంతో... భారీ అక్రమానికి తెరలేపారు. కలెక్టర్ కార్యాలయంలోని ఫెయిర్ అడంగల్‌లోనే హక్కుల దారుల జాబితా నుంచి వారి పేర్లు తొలగించి ఘరానా భూ దందాకు తెరతీశారు. తన సొంత మనుషులు, అనుచరులనే 'యజమానులు'గా చేరుస్తూ ఆర్ ఎస్ఆర్‌ను తమకు ఇష్టం వచ్చినట్లుగా మార్చుకున్నారు. జగన్ ప్రభుత్వంలో ఆయన కీలక ప్రజాప్రతినిధిగా ఉండటంతో అధికార యంత్రాంగాన్ని కనుసైగతో శాసించారు. ఏకంగా కలెక్టరేట్‌లోని రీ సెటిల్‌మెంట్ రిజిస్టర్ (ఆర్ఎసఆర్)లో ఫెయిర్ అడంగల్‌లో ఉన్న భూమి రికార్డులను మార్చేశారు. సర్వే నంబరు 195-1లో అసలు హక్కుదారు పేరును చెరిపేసి... దానిపైనే తన ముఖ్య అనుచ రుడి పేరు రాయించారు. 195-3 సర్వే నంబరు భూమి హక్కుదారుగా మరో అనుచరుడి పేరు రాయించారు. ఇలా పలు భూముల అసలు యజమానులను పేర్లను చెరిపివేసి... తమ సొంత మనుషుల పేర్లు రాయించారు. ఇది ఫోర్జరీ తరహాలో నైపుణ్యంతో చేసిన పని కూడా కాదు. పక్కాగా నాటు పద్ధతిలో ఒకపేరు చెరిపివేసి, మరోపేరు రాసినట్లుగా చూడగానే అర్థమవుతుంది.

**అప్పుడే నిర్ధారించినా...** భూమి పత్రాల తారుమారుపై జగన్ హయాంలోనే జిల్లా జాయింట్ కలెక్టర్ నివేదిక ఇచ్చారు. కానీ... అప్పటి ప్రభుత్వ పెద్దలు, రెవెన్యూ అధికారులు దీనిని కప్పిపెట్టారు. బాధితులూ భయంతో నోరెత్తలేదు. ఇప్పుడు... కూటమి సర్కారు రావడంతో ధైర్యంగా ముందుకొచ్చి తమ భూములను కాపాడాలని మొరపెట్టుకున్నారు. ప్రభుత్వం మరోసారి సమగ్ర విచారణ చేయించింది. భూ దందా నిర్ధారణ అయింది. ఎలాంటి వివాదం లేని భూముల రికార్డులను తారుమారు చేయడం తీవ్రమైన నేరం. భూములను వివాదంలో పెట్టి వాటి అసలు హక్కుదారులను భయభ్రాంతులకు గురిచేసి బలవంతపు సెటిల్‌మెంట్ చేయించుకోవాలన్నది ఆ నేత అసలు లక్ష్యం. అందుకే తన అధికారాన్ని అడ్డంపెట్టుకొని రికార్డులను మార్చేశారు.

**ఇదెలా సాధ్యపడింది?** భూముల రికార్డులు చాలా పదిలంగా ఉండాలి. అప్పుడే హక్కుదారులకు రక్షణ ఉంటుంది. ఇందుకోసం ప్రభుత్వం మూడు సెట్ల రికార్డులు నిర్వహిస్తుంది. ఒక రికార్డు తహశీల్దార్ ఆఫీసులో, మరొకటి జిల్లా సహాయ సర్వే సెటిల్‌మెంట్ అధికారి (ఏడీ) కార్యాలయంలో ఉంటుంది. మూడో సెట్ రికార్డు కలెక్టర్ కార్యాలయంలో ఉంటుంది. వీటిలో... కలెక్టరేట్‌లోని రికార్డే భూములకు ప్రధాన రక్షణగా ఉంటుంది. కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఆర్‌ఓల అనుమతి లేకుండా ఆ రికార్డులను ఎవరూ ముట్టుకోవడానికి వీల్లేదు. అంటే... అది సూపర్ సెక్యూరిటీలో ఉండే రికార్డు. అలాంటి రికార్డునే వైసీపీ నేత ఈజీగా మార్చేయడం గమనార్హం.

**పేదల ఫిర్యాదుతో...** రికార్డులు మార్చేసిన తర్వాత... ఆ భూములను భౌతికంగా దక్కించుకునేందుకు వైసీపీ నేత ప్రయత్నించారు. దీంతో వాటి అసలు యజమానులు... నాటి సీసీఎల్ఏ సాయిప్రసాద్‌ను ఆశ్రయించారు. కబ్జాదారుల కోరల నుంచి తమ భూములు కాపాడాలని వేడుకున్నారు. ఆ ఫిర్యాదుపై విచారణ చేసి నివేదిక ఇవ్వాలని 2023 నవంబరులో సీసీఎల్ఏ ఆదేశించారు. అప్పటి కాకినాడ జాయింట్ కలెక్టర్ విచారణ జరిపి... కలెక్టరేట్‌లో ఉన్న ఫెయిర్ అడంగల్‌ను మార్చేశారని నిగ్గు తేల్చుతూ నివేదిక ఇచ్చారు. దీని ఆధారంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను రెవెన్యూ శాఖ ఆదేశించింది. అంటే... శాఖాపరమైన విచారణతోపాటు, రికార్డుల తారుమారుపై పోలీసు కేసూ నమోదు చేయాలి. కానీ... ఇవేవీ జరగలేదు. ఎందుకంటే, గత వైసీపీ ప్రభుత్వంలో ఆయన అంత శక్తిమంతుడు! దీంతో... అధికారులెవరూ ఆయనను టచ్ చేయలేకపోయారు.

**కూటమి ప్రభుత్వం వచ్చాక...** ఫోర్జరీకి గురైన రికార్డులను చక్కదిద్దామని, హక్కుదారుల ప్రయోజనాలు కాపాడామని అధికారులు నాడు సీసీఎల్ఏకు నివేదించారు. కానీ... ఇది ఆచరణలోకి రాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఆ రికార్డులను సరిదిద్దలేదు. ఆ భూములను తమ ఆధీనంలోకి తీసుకునేందుకు ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. దీంతో... బాధితులు తమ సమస్యను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తదితరుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించాలని వారు ఆదేశించడంతో...'ట్యాంపరింగ్ నిజమే'నని అధికారులు స్పష్టంచేశారు. కానీ...చర్యలు శూన్యం.

**కాపాడుతున్నదెవరు?**

జగన్ ప్రభుత్వంలో వైసీపీ నేతల భూదందాలు, కబ్జాలపై నాటి ప్రతిపక్ష, టీడీపీ, జనసేనలు రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో పెద్ద పోరాటాలు చేశాయి. అధికారంలోకి వచ్చాక... చర్యలు కూడా తీసుకుంటున్నారు. కానీ... కాకినాడలో వైసీపీ కీలక నేత చేసిన భూదందా జోలికి మాత్రం వెళ్లకపోవడం గమనార్హం! దీనికి కారణాలేమిటని ఆరా తీయగా... అదే జిల్లాకు చెందిన కీలక టీడీపీ నేత, ఆయన కుమారుడు సదరు వైసీపీ నేతతో అంటకాగుతున్నట్లు తెలిసింది. ఆయన్ను టచ్ చేయడానికి వీల్లేదని, ఆ భూముల జోలికి వెళ్లవద్దని ఈ తండ్రీ కొడుకులు ఒత్తిళ్లు చేస్తున్నారు. దీంతో తమకు న్యాయం ఎలా జరుగుతుందంటూ బాధితులు ఆందోళనకు గురవుతున్నారు.

# ఇంజనీరింగ్‌లో పెరిగిన సీట్లు

**2 లక్షలకు పైగా అందుబాటులోకి**

**అందులో సగానికిపైగా సీఎసఈకే**

**యూనివర్సిటీ కాలేజీలో క్వాంటమ్ కంప్యూటింగ్**

**కొత్తగా రెండు కళాశాలలకు అనుమతి**

రాష్ట్రంలో ఈఏడాది సుమారుగా 34 వేల ఇంజనీరింగ్ సీట్లు అదనంగా అందుబాటులోకి వచ్చాయి. గతేడాది 1.81 లక్షల సీట్లకు అఖిల భారత సాంకేతిక విద్యా మండలి(ఏఐసీటీఈ) అనుమతులు ఇచ్చింది. ఈ ఏడాది దాదాపు 2.15 లక్షల సీట్ల భర్తీకి అనుమతి లభించింది. 18 ప్రభుత్వ కళాశాలల్లో 6,400 సీట్లు, 225 ప్రైవేటు కళాశాలల్లో 1,79,334 సీట్లు, 11 ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో 11,500 కన్వీనర్ కోటా సీట్లు... మొత్తంగా 1,97,234 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో మేనేజ్‌మెంట్ కోటా సీట్లు కూడా ఉంటాయి. అవి కూడా కలిపితే మొత్తం సీట్లు 2.15 లక్షలు దాటుతాయని సాంకేతిక విద్యాశాఖ అంచనా వేసింది. ఈ మొత్తంలో కంప్యూటర్ సైన్స్(సీఎసఈ) బ్రాంచ్ సీట్లు సగానికిపైగా ఉన్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో 1,02,614 సీఎసఈ సీట్లున్నాయి. ఐటీలో 6,360, సివిల్‌లో 8,180, మెకానికల్‌లో 9,815, ఈఈఈలో 10,895, ఈసీఈలో 32,300, ఇతర శాఖల్లో 16,260 సీట్లు అందుబాటులో ఉన్నాయి. యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీల్లో ఆరు రకాల కొత్త కోర్సులకు అనుమతి లభించింది. ఏఎన్‌యూ పరిధిలో సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్, ఏఐ అండ్ ఎంఎల్... ఏయూ పరిధిలో వీఎల్ఎసఐ, క్వాంటం కంప్యూటింగ్... కృష్ణా వర్సిటీ పరిధిలో ఏఐ అండ్ ఎంఎల్ కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. ఒక్కో బ్రాంచ్‌లో 60 చొప్పున సీట్లు కేటాయించారు. కొత్తగా ప్రకాశం జిల్లాలో, గుడివాడలో కలిపి రెండు కళాశాలలకు అనుమతులు వచ్చాయి. మొత్తంగా వర్సిటీ కాలేజీల్లో 360, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 19,974 సీట్లు పెరిగాయి. ఈ సంవత్సరం ఇంటర్‌లో ఉత్తీర్ణత శాతం భారీగా పెరిగింది. దీంతో ఇంజనీరింగ్ అడ్మిషన్లు పెరిగే అవకాశం ఉంది. ఈ ఏడాది జనరల్ కేటగిరీలో 3,93,976 మంది ఇంటర్ పూర్తిచేశారు.



**పాత ఫీజులతోనే..?** ఈ విద్యా సంవత్సరంలో కూడా దాదాపుగా పాత ఫీజులే ఖరారయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇంజనీరింగ్ కోర్సుల ఫీజుల అంశం న్యాయస్థానంలో ఉంది. గతేడాది కోర్టు ఆదేశాల మేరకు కనీస ఫీజు రూ.40 వేలు, గరిష్ఠ ఫీజు రూ.1.05 లక్షలుగా ఖరారు చేశారు. ఈ సంవత్సరం కూడా దాదాపుగా అవే ఫీజులతో అడ్మిషన్లు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. మొత్తం కళాశాలల్లో 110... రూ.40 వేల ఫీజు స్థాయిలోనే ఉన్నాయి. ఎనిమిది కాలేజీల్లో మాత్రమే ఫీజు రూ.లక్ష దాటింది. ఈ విద్యా సంవత్సరం తర్వాత మళ్లీ మూడేళ్ల కాలానికి ఒకేసారి ఫీజులు నిర్ణయిస్తారు.

# జనంతో సీఎం!

ఒక టోపీ, ఒక చెప్పుల జత తీసుకుని రూ.5 వేలు ఇచ్చారు. గ్రా మంలో మరో మహిళలకు పిం ఛన్ అందజేశారు. అక్కడే ఒక చిన్నపిల్లను ఎత్తు కుని ముద్దాడారు. తల్లితో మాట్లాడా రు. అనంతరం సీఎం మాట్లా డుతూ 'ప్రతి కుటుంబాన్ని బంగారు కు టుంబంగా తీర్చిదిద్దే బృహత్తర కార్యక్రమమే పీ4.. సమాజం మీకు ఎంతో ఇచ్చింది. అందులో కొంత తిరిగివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది' అని సీఎం చంద్రబాబు స్పష్టంచేశారు. పబ్లిక్, ప్రైవేటు, పీపుల్, పార్టనర్‌షిప్ (పీ4) ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు కృషి చేస్తానన్నారు. రాజమహేంద్రవరం/కొవ్వూరు/తాళ్లపూడి, జూలై 1సమాజంలో 10 శాతం ఉన్నతమైన, ఆదర్శవంత మైన కుటుంబాల నుంచి సమాజంలో దిగువన ఉన్న 20 శాతం మంది ప్రజలను దత్తత తీసుకునే బృహత్తర కార్యక్రమం పీ4 అని చెప్పారు. సంప న్నులు పేద కుటుంబాలను దత్తత తీసుకుని మూడు దశల్లో ఆ కుటుంబానికి అండగా నిలబడి ఉన్నతికి తమ వంతు గా బాధ్య త తీసుకోవాలన్నారు. 2029 నాటికి పేదరికం లేని సమాజం కోసం కృషి చేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ దేశంలో ఏపీలోనే ఎక్కువ మొత్తంలో పింఛన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జిల్లా ప్రగతి తదితర అం శాలను వివరించారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే లక్ష్యం తో సీఎం చంద్రబాబు దార్శనికతతో రూపొందించిన 10 విజన్ డాక్యుమెంట్‌లో పేదరిక నిర్మూలనకు ప్రథమస్థానం ఇవ్వడం జరిగిందన్నారు. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొవ్వూరు ప్రభుత్వాస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా మార్చాలని గతంలో 150 పడకల ఈ ఆస్పత్రిని అభివృద్ధి కోసం కలెక్టర్ ద్వారా ప్రతిపాదనలు పంపించామని గుర్తుచేశారు. జిల్లాలోని ఎత్తిపోతల పథకాల మరమ్మతులకునిధులు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శాశ్వత భవన నిర్మాణం చేపట్టాలని కోరారు. కొవ్వూరు పరిసర ప్రాంత ప్రజలకు గోదావరి జలాలను శు ద్ధిచేసి తాగునీరుగా అం దించాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు విన్నవించారు. వీటిపై సీఎం సాను కూలంగా స్పందిం చారు. అడినవన్నీ ఇచ్చారు.. వెంటనే వరాల జల్లు కురిపించారు.

**దేవుడింతే ఇచ్చాడు.. ఇది మా ఖర్మ..అనే ఆలోచన మానేయాలి!** సీఎం చంద్రబాబునా యుడు కొవ్వూరు నియోజకవర్గ పర్యటన ఆసక్తికరంగా సాగింది. గతంకంటే భిన్నంగా ఆయన మాటల్లో మార్పు కనిపించింది. పేదల సేవలో..అనే కార్యక్రమానికి వచ్చిన ఆయన నిజంగా పేదలతో మమేకమయ్యారు. పేదలు ఆత్మ గౌరవంతో, విశ్వాసంతో ఆలోచనలు పెంచుకోవాలని , దేవుడింతే ఇచ్చాడు.ఇది మాఖర్మ, నిత్యం కష్టపడడ మే మా బతుకు అనే ఆలోచనలు చేయడం మానేయమని పిలుపునిచ్చారు. అంతేకాదు చర్మకార పింఛను దారు డైన పోసిబాబును కొవ్వూరు మండలం ధర్మవరంలో కారులో ఎక్కించుకుని తాళ్లపూడి మండలం మలక పల్లి వరకూ సుమారు రెండు కిలోమీటర్ల మేర తీసుకె ళ్లారు. కారులో పక్కనే కూర్చొపెట్టుకుని వృత్తి, జీవన స్థితిగతులపై ఆరాతీశారు. ఆయన ఇంటికి వెళ్లి పింఛన్ ఇచ్చారు. పోసిబాబు మాదిగ డప్పు తీసుకుని ఎలా కొట్టాలో అడిగి కాసేపు డబ్బు వాయించారు. అతని భుజంపై చేయి వేసి వీధిలో నడిచి వెళ్లారు. మరో పింఛన్‌దారుడి బిడ్డను ఎత్తుకుని ఆడించారు. సభానం తరం అనేక మంది సమస్యలు విని అందరికీ అండగా ఉంటానని చెప్పడంతో ప్రజలంతా ఆనందపడ్డారు.

**రెండున్నర గంటలు ఆలస్యంగా భోజనం** రాజమహేంద్రవరం : చంద్రబాబు సా?ధారణంగా మధ్యాహ్నం 1-2 గంటల మధ్య భోజనం ముగిస్తారు. ఆయన కారవాన్‌లోనే భోజనానికి ఓ 15 నిమిషాలు సమయం తీసుకుంటారు. మలకపల్లి సభకు ఆయన 11 గంటలకు రావాల్సి ఉండగా వాతావరణం అనుకూలించక 2 గంటలకు చేరుకున్నారు. అప్పటికే కారవాన్‌లో భోజనాన్ని సిద్ధం చేశారు. కానీ ప్రజలు వేచి చూస్తున్నారంటూ ఆయన నేరుగా సభా వేదికపైకి చేరుకున్నారు. సభ ముగిసేసరికి సుమారు సాయంత్రం 4 గంటలు దాటింది. సభ ముగిసిన తర్వాత ప్రజల వినతులు, ఫొటోల అనంతరం ఆయన కార్యకర్తల సమావేశ ప్రాంగణానికి 4.30 గంటల ప్రాంతంలో చేరుకున్నారు. అప్పుడు కారవాన్‌లో భోజనం ముగించుకొని 5 గంటలకు సమావేశానికి వెళ్లారు.

**పోలీసుల ఓవరాక్షన్..** కొవ్వూరు : సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో పోలీసులు అతిచేశారు. ఎవరినీ సీఎం చంద్రబాబు చెంతకు వెళ్లనీయకుండా సుమారు కిలోమీటర్ దూరంలోనే బందోబస్తు నిర్వహించారు. మల్లకపల్లిలో 2 వేల మందికి సరిపడా వేదికను సిద్ధం చేయగా అంత మందినీ తనిఖీ చేసి లోపలకు అనుమ తించారు.. చంద్రబాబు కాన్వాయ్ వస్తుంటే జనాన్ని పక్కకు తోసేశారు.. దీంతో సభకు వచ్చిన జనం అసహనం వ్యక్తంచేశారు. పార్టీ కార్యకర్తల సమావేశం వద్దా ఇదే పరిస్థితి కనిపించింది. ఎంపిక చేసిన వారిని మాత్రమే లోపలకు అనుమతించారు. దీనిపై కార్యకర్తలు అసహనం వ్యక్తం చేశారు.

# జగన్ క్వాష్ పిటిషన్ పై నేడు విచారణ

దాఖలైన క్వాష్ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు విచారణ చేపట్టనుంది. తనపై రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఈ కేసు నమోదు చేశారని, దానిని కొట్టివేయాలని కోరుతూ జగన్ దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయస్థానం వాదనలు విననుంది. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామంలో ఇటీవల జగన్ పర్యటిస్తున్న సమయంలో సింగయ్య అనే వైసీపీ కార్యకర్త జగన్ ప్రయాణిస్తున్న వాహనం కింద పడిపోయి చనిపోయాడు. ఈ నేపథ్యంలో జగన్ సహా పలువురిపై కేసు నమోదయింది. ఈ కేసును పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనదిగా పేర్కొంటూ జగన్ ఇతర నిందితులు కోర్టును ఆశ్రయించారు. తమపై పెట్టిన కేసును రద్దు చేయాలని కోరుతూ వేర్వేరుగా క్వాష్ పిటిషన్లు దాఖలు చేయగా, వాటన్నింటినీ కలిపి ఉన్నత న్యాయస్థానం విచారిస్తోంది.

# కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు షాక్..

**సీఎంను మార్చాల్సిందేనని డీకే శివకుమార్ వర్గం పట్టు**

**100 మంది ఎమ్మెల్యేలు మాతోనే ఉన్నారని వెల్లడి**

**నాయకత్వ మార్పు తప్పదంటూ పార్టీ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు**

**అసమ్మతిని చల్లార్చేందుకు రంగంలోకి దిగిన అధిష్ఠానం**

కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పీఠంపై నెలకొన్న వివాదం రోజురోజుకూ ముదురుతోంది. సీఎం పదవి నుంచి సిద్ధరామయ్యను తప్పించి డీకే శివకుమార్ ను కూర్చోబెట్టాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. దాదాపు 100 మంది ఎమ్మెల్యేలు సీఎం మార్పును కోరుకుంటున్నారని, డీకే శివకుమార్ వర్గానికి చెందిన ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ పరిణామాలతో కాంగ్రెస్ అధిష్ఠానం అప్రమత్తమైంది. పార్టీ సీనియర్ నేత రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా బెంగళూరు పర్యటనకు రానున్న నేపథ్యంలో ఇక్బాల్ హుస్సేన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక్బాల్ హుస్సేన్ మీడియాతో మాట్లాడుతూ, "పార్టీ బలోపేతానికి డీకే శివకుమార్ అవిశ్రాంతంగా కృషి చేశారు. ఆయనకు సీఎం అయ్యే అర్హత ఉంది. వంద మందికి పైగా ఎమ్మెల్యేలు ఆయనకు మద్దతుగా నిలిచేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పుడు నాయకత్వ మార్పు జరగకపోతే 2028 ఎన్నికల్లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి రావడం కష్టం" అని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని సుర్జేవాలా దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు. అయితే, ఈ ఆరోపణలను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీవ్రంగా ఖండించారు. మైసూరులో డీకే శివకుమార్‌తో కలిసి మీడియాతో మాట్లాడిన ఆయన, తమ ప్రభుత్వం ఐదేళ్లపాటు 'బండ'లా పటిష్ఠంగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. సిద్ధరామయ్యను ఆయన మద్దతుదారులు 'బండ' అని పిలుచుకుంటారు. శివకుమార్‌తో తన సంబంధాలు సజావుగా ఉన్నాయని చెప్పడానికి ఆయన చేయి పట్టుకుని ఐక్యతను ప్రదర్శించారు. మరోవైపు, కాంగ్రెస్ అధిష్ఠానం పంపిన సుర్జేవాలా సైతం నాయకత్వ మార్పు వార్తలను కొట్టిపారేశారు. తన పర్యటన కేవలం పార్టీ సంస్థాగత అంశాలపై సమీక్షకేనని, సీఎం మార్పు వార్తలు కేవలం కల్పన మాత్రమేనని అన్నారు. 2023 ఎన్నికల విజయం తర్వాత సీఎం పదవి కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య తీవ్ర పోటీ నెలకొనగా, అధిష్ఠానం జోక్యంతో శివకుమార్ డిప్యూటీ సీఎం పదవికి అంగీకరించిన విషయం తెలిసిందే.

# మత్స్యకారుల పంట పండింది



వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో చాలామంది మత్స్యకారులు చేపల వేటకు వెళ్లడానికి వెనుకాడుతున్నారు. అయితే అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడక, ఆ చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన కొందరు మంగళవారం తెల్లవారుజామున 20 ఇంజన్ తెప్పల (చిన్నసైజు బోట్లు)పై చేపల వేటకు వెళ్లారు. వారికి భారీగా చేపలు చిక్కాయి. వెళ్లిన ప్రతి తెప్పకు రూ.20 వేలకు తక్కువ లేకుండా చేపలు చిక్కాయి. పూడిమడక శివారు జాలారిపాలేనికి చెందిన ఒక మత్స్యకారుడికైతే ఒక్కొక్కటి సుమారు 110 కిలోల బరువు ఉన్న మూడు భారీ కొమ్ముకోనెం చేపలు చిక్కాయి. ఒక్కొక్క కొమ్ము కోనెం వ్యాపారులు రూ.28 వేలు చొప్పున కొనుగోలు చేశారు.

# నంద్యాలలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి ఫరూక్




నంద్యాల ప్రతినిధి. జూలై 01 .పల్లె వెలుగు ):నంద్యాల టౌన్ 36 వ వార్డులో లబ్ధిదారుకు స్వయంగా పింఛన్లు రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అందజే సారు.ఈ సందర్భంగా 36 వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతి ప్రసాద్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో .. రామకృష్ణ స్కూల్ వీధిలోని ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా పింఛన్ అందజేసిన రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ .ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు కే దక్కిందని అన్నారు ... అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అన్నారు గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని ... ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారన్నారు ... టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం 3000/-రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలా ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ ఆదివారం వస్తే 31వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 1 జులై 2025 వ తేదీన నంద్యాల రామకృష్ణ స్కూల్ వీధిలో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో , అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ అధికారులకు , టిడిపి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రజలకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న , అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాసు , టిడిపి నాయకులు ఉదయ్ కుమార్ , శేఖర్ రెడ్డి నగరడం , సుధీర్ , చంటి , పుల్లయ్య , సురేష్ , బాబు , దాసు , రూబిన్ , సచివాలయం అడ్మిన్ శర్మ మరియు టిడిపి మహిళా నాయకురాలు దుండగుల వెంకటలక్ష్మి , మేరీ , కళ్యాణి , మాధవి సచివాలయం సిబ్బంది టిడిపి నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




# నంద్యాల వైద్యుల సేవలు అభినందనీయం మంత్రి ఫరూక్.




## తిరుమల పునీత్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్యుల దినోత్సవ ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన మంత్రి ఫరూక్.

పల్లె వెలుగు నంద్యాల. జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకుని జులై 1 వ తేదీన తిరుమల పునీత్ ఆసుపత్రి ఆధ్వర్యంలో చెవి, ముక్కు, గొంతు నిపుణులు డాక్టర్ అనిల్ కుమార్, చర్మవ్యాధి నిపుణురాలు డాక్టర్ హరితల నిర్వహణలో డాక్టర్ అనిల్ కుమార్ తండ్రి దివంగత డాక్టర్ సత్యనారాయణ జ్ఞాపకార్థం రెండు రోజుల ఉచిత వైద్య శిబిరం మంగళవారం రాష్ట్ర న్యాయ,మైనారిటీ శాఖల మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. దివంగత వైద్యులు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల వైద్యులు సేవా దృక్పథంతో అనేక వైద్య శిబిరాలు,ప్రజా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని అభినందించారు. వైద్య సదస్సులు, ప్రజా ఆరోగ్య అవగాహన సభలు, వైద్య శిబిరాల నిర్వహణ కోసం నంద్యాల ఐఎంఎ భవనాన్ని నిర్మిస్తామని అభ్యర్థించడంతో వారికి ప్రభుత్వ స్థలం కేటాయించడానికి ప్రతిపాదిస్తున్నామన్నారు. డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ హరిత ప్రతి సంవత్సరం వైద్యుల దినోత్సవం రోజు వారి తండ్రి జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి పేదలకు సేవలు అందించడం ప్రశంసనీయమని అన్నారు. నంద్యాలలో స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వైద్యుల సేవలు అందుబాటులోకి రావడంతో నగరాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గిపోయిందన్నారు. వైద్యులు ప్రజలకు మానవతా దృక్పథంతో సేవలు అందించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. నంద్యాలలో డాక్టర్ రవి కృష్ణ,డాక్టర్ సహదేవుడు, డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ అనిల్ కుమార్ ఇంకా అనేకమంది వైద్యులు వైద్య వృత్తికే పరిమితం కాకుండా, దివ్యాంగుల సేవలు, సాంస్కృతిక, సాహిత్య, క్రీడా, సామాజిక కార్యక్రమాల నిర్వహణలో కూడా క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గత నాలుగు దశాబ్దాలుగా నంద్యాల అభివృద్ధిలో కీలక పాత్ర వహించారని, ప్రస్తుతం మంత్రిగా నంద్యాల అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తున్నారని,ప్రభుత్వ కార్యక్రమాలకు వైద్యుల సహకారం కొనసాగిస్తామన్నారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, రోటరీ మాజీ గవర్నర్లు కల్లూరి రామలింగారెడ్డి, కందుకూరి శ్రీరామ్మూర్తి, చిన్నపరెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షులు వివేకానంద రెడ్డి, కార్యదర్శి బాలకృష్ణ సమావేశంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ ను డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ హరిత దంపతులు ఘనంగా సత్కరించారు. అదేవిధంగా మంత్రి డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ నర్మద, డాక్టర్ కల్పనలకు వైద్య దినోత్సవ పురస్కారాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నాయకులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ వసుధ, పలువురు వైద్యులు, రోటరీ క్లబ్ సభ్యులు శిబిరంలో చికిత్స పొందడానికి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు. ఈ శిబిరంలో 500 మంది రోగులను చూసి, అవసరమైన పరీక్షలు నిర్వహించి దాదాపు లక్ష రూపాయల విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి తేదీలు కేటాయించి ఉచితంగా చేయడం జరుగుతుందని డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారు.

# నన్నూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



**ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ పీ రంజిత్ భాష .**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఓర్వకల్లు మండలం, నన్నూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొని, లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన పాణ్య%శీ% ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ పీ రంజిత్ భాష . ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ..ప్రజా ప్రయోజనాలు, రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం నినాదాలతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. గ్రామంలో స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నా రు. సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, మండల నాయకులు సంబధిత ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ పెన్షన్ పేదవారికి ఆసరా..

### టీడీపీ నేత నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి..



మహానంది, పల్లె వెలుగు ఎన్టీఆర్ పెన్షన్లు పేదవారికి ఆసరాగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలంలోని గ్రామాల్లో తెల్లవారుజాము నుంచే ఎన్టీఆర్ భరోసా ఫించన్లలను, టిడిపి నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అదేవిధంగా మసీదుపురం గ్రామంలో టీడీపీ నేత చంద్రమౌళీశ్వర రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి పింఛన్లు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి నెలా ప్రభుత్వం అందించే ఎన్టీఆర్ భరోసా పెన్షన్, పేదవారికి ఆసరాగా ఉంటుందని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పేరిట వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్ నగదును అందజేస్తున్నారని తెలిపారు.

## నవోదయ'కు క్రీస్తు జ్యోతి విద్యార్థి ఎంపిక



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని క్రీస్తు జ్యోతి పాఠశాలలో చదువుతున్న విద్యార్థి జే. మహిధర్ ఎమ్మిగనూరు బనవాసి నవోదయలో 2025-26 విద్యా సంవత్సరానికి నిర్వహించిన 9వ తరగతి ఫలితాల్లో చదివేందుకు ఎంపికయ్యాడు.తమ పాఠశాలకు చెందిన విద్యార్థి జే .మహిధర్ 9వ తరగతిలో ప్రవేశానికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ సిధిన్ సాముయెల్ మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు అభినందించారు. సందర్భంగా మహిధర్ మాట్లాడుతూ.. తన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో సీటు సాధించగలిగానని తెలిపాడు.

## వైయస్ కృషివల్లే గ్రామ సేవకులకు పదోన్నతులు



బండి ఆత్మకూరు పల్లెవెలుగు జూలై 1 : మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కృషి కారణంగానే గ్రామ సేవకులకు పదోన్నతులు లభించాయని వక్తలు పేర్కొన్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల బండి ఆత్మకూరు గ్రామాలలో పనిచేస్తున్న గ్రామ కార్య దర్శిలు తలారి వెంకటేశ్వర్లు ఏసు పాదముల పదవీ విరమణ సందర్భంగా బండి ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామాలలో ఏళ్ల తరబడి నుండి గ్రామ సేవలుగా వెట్టిచాకిరి చేస్తూ అర్హతలు ఉన్నప్పటికీ పదోన్నతులు లేక చాలా ఇబ్బందులు పడ్డారని వక్తలు పేర్కొన్నారు. గ్రామ సేవకులు అనేక మార్లు పోరాటం చేసిన మేరకు 2008లో ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి గ్రామ సేవకులకు పదోన్నతులను కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని అన్నారు. గ్రామ సేవకులుగా 10 సంవత్సరాల అనుభవం ఉన్నవారికి గ్రామ కార్యదర్శులుగా నియా మితమయ్యే అవకాశాన్ని కల్పించాలని అన్నారు. చరిత్ర ఉన్నంతవరకు వైఎస్ రాజశేఖర్ రెడ్డిని గ్రామ సేవకులు ఎవరు మరువలేరని మరువరాదని కూడా అన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన తలారి వెంకటేశ్వర్లు ఏసు పాద%శీ% లను అధికార యంత్రాంగం రాజకీయ ప్రముఖులు ఆత్మీయ బంధువులందరూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పద్మావతమ్మ, మాజీ మండలాధ్యక్షుడు దే రెడ్డి శివ నాగిరెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త పరమేశ్వర్ రెడ్డి గ్రామ రెవెన్యూ కార్యదర్శులు రెవెన్యూ సిబ్బంది తో పాటు పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.




## జులై 5,6 వ తేదీలలో ఉమ్మడి కర్నూలుల జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ ఎంపికలు

నంద్యాల ప్రతినిధి. జూలై 01 . (పల్లె వెలుగు ):ఉమ్మడి కర్నూలు జిల్లాస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ ఎంపికలు జులై 5 మరియు 6వ తేదీలలో శనివారం మరియు ఆదివారం నాడు నిర్వహించుచున్నట్లు జిల్లా బ్యాట్మెంటన్ అసోసియేషన్ కార్యదర్శులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. వంశీధర్ తెలిపారు.స్థానిక నంద్యాల పట్టణంలోని నంది పైప్స్ ఇండోర్ స్టేడియం నందు జులై 5వ తేదీ శనివారం నాడు అండర్ 11,13 మరియు 15 సంవత్సరాలు లోపు బాలబాలికల విభాగం క్రీడాకారులకు మొదలుకొని జులై 6వ తేదీ ఆదివారం అండర్ 17,19 బాలబాలికల విభాగం క్రీడాకారులకు,మరియు సీనియర్స్ విభాగము పురుషుల మరియు మహిళా క్రీడాకారులకు బ్యాడ్మింటన్ ఎంపికలు నిర్వహించనున్నారు.అన్ని విభాగాలలో సింగిల్స్ మరియు డబుల్స్ నందు విడివిడిగా పోటీలను నిర్వహించి జిల్లా జట్లను ఎంపిక చేయనున్నారు.ఈ పోటీలలో గెలుపొందిన జట్లు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనుటకు అర్హత సాధిస్తారు. ఈ ఎంపికలలో పాల్గొనదలచిన క్రీడాకారుడు తన డేట్ అఫ్ బర్త్ తో సహా పార్ట్నర్ పేరును పొందపరుస్తూ ఎంట్రీలు ఇవ్వాల్సి ఉంటుందని వారు తెలిపారు.ఎంట్రీలను కోచ్ నాగార్జున (8985809434) నెంబర్ కు జులై 4వ తేదీ సాయంత్రం లోపు అందజేయవలనని తెలిపారు.

# జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం



నంద్యాల ప్రతినిధి. జూలై 01 . పల్లె వెలుగు :నంద్యాల నడిగడ్డలోని రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణంలో అప్పటి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, డాక్టర్ బి సి రాయ్ జన్మదినమైన జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా అలాగే ప్రముఖ ప్రజా వైద్యుడు డాక్టర్ వి. బ్రహ్మారెడ్డి జన్మదిన సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ మరియు తాహెరా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యుడు యాకుబ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ బాబన్, సీనియర్ మహిళా వైద్యురాలు డాక్టర్ నెరవాటి అరుణకుమారి, ప్రముఖ మానసిక వైద్యురాలు డాక్టర్ ఆరిఫా భాను, రెడ్ క్రాస్ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష, తేలకపల్లి చైతన్య, రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, డిఎఫ్ఓ అబ్దుల్ సమీ, రాయల్ స్కూల్/నారాయణ స్కూల్ కరస్పాండెంట్ ఇషాక్ వలి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబన్, డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ అరిఫాబానులను ఘనంగా సన్మానించారు. అలాగే తాహేరా ఎడ్యుకేషనల్ సొసైటీ, రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సిబ్బంది రిజ్వానా, సుమతి, హుస్సేన్ బాషా, రేష్మ మరియు యాకూబ్ ఇషాక్ మిత్ర బృందము దాదాపు 25 మందికి పైగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఏర్పాటుయినప్పటి నుంచి రక్తం కొరత లేకుండా అవసరమైన వారికి సేవలు అందిస్తున్నారని, జిల్లాలో రెడ్ క్రాస్ సేవలను కొనియాడారు. అలాగే రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యాకూబ్, ఇషాక్, వారి మిత్రులను అభినందించారు.




# బదలీలు సహజం సేవలు చిరస్మరణీయం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 1: ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు బదిలీలు సహజమని అయితే వారు చేసే సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని బండి ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారి యశోద అన్నారు. మండల పరిధిలో ఉన్న సింగవరం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న పలువురు బదిలీ అయ్యారు. లెక్కల ఉపాధ్యాయుడు దస్తగిరి చింతకుంటకు, హిందీ ఉపాధ్యాయురాలు ఆరిఫ్ జహానా వెలుగోడు మండలం మోత్కూరు కు, పి సి హెచ్ చంద్రశేఖర్ రెడ్డి మహానంది మండలం తిమ్మాపురం పాఠశాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం ఉపాధ్యాయులకు సన్మానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులకు మె మెంటోలు అందజేసి శాలువాలతో పూలమాలలతో సత్కరించారు. పాఠశాల అభివృద్ధికి వారు చేసిన సేవలను కొనియాడారు. జిల్లా ఎన్జీసీ కోఆర్డినేటర్ గా ఉన్న చంద్రశేఖర్ రెడ్డి పాఠశాల అభివృద్ధి విషయంలో సహకరించారని ఆయన సేవలు మరువలేనివని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు సుధాకర్,ఆంజనేయులు నాయక్రే, ఋకా దేవి విజయలక్ష్మి, అమర్నాథ్ రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రంచనుగా ఒకటవ తేదీనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

## ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం... మంత్రి టి.జి. భరత్...

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో.రాష్ట్రంలో ఠంచనుగా ప్రతి నెలా ఒకటవ తేదీనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేస్తున్నామని,ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులో కి తెస్తున్నాం అని పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి. భరత్ పేర్కొన్నారు.మంగళవారం ఉదయం కర్నూలు పట్టణ కె.సి. కెనాల్ ప్రక్కన స్వామి రెడ్డి నగర్ లో పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ కె.యి.వరలక్ష్మీ- రూ4000,కె.లక్ష్మీ దేవి- రూ4000,సి.నాగలక్ష్మి-రూ6000,షేక్షావలి రూ6000,మెహబూబ్ భాష-రూ6000,లతీఫ్ ట్రాన్స్ జెండర్-రూ4000 లకు వారి ఇంటి వద్ద కు వెళ్లి చేశారు. వృద్ధాప్య పెన్షన్ 4వేలు,వికలాంగ పెన్షన్లు 6వేలు చొప్పున దాదాపు 35 మందికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి అందరి ఇళ్లకు వెళ్లి పెన్షన్లను ఒకటవ తారీఖున మీ దగ్గర కు వచ్చి పంపిణీ చేస్తున్నామని , రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతుందని , ఒకటవ తారీకు సెలవు ఉంటే ఒక రోజు ముందుగానే పెన్షన్లను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రమంతటా అన్న క్యాంటీన్ల ద్వారా ఐదు రూపాయలకే ఆహారం అందిస్తున్నామని తెలియజేశారు. చదువుకుంటున్న పిల్లలకు తల్లికి వందనం అమలు చేసి కుటుంబము లో ఎంతమంది పిల్లలు కలిగి ఉన్నారో అంత మందికి తల్లికి వందనం అమలు చేసి సొమ్మును అందజేస్తున్నామని, ఆగష్టు 15 నుండి మహిళలకు ఉచితంగా బస్సు సేవలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు తెలిపారు.ఒకే ఇంటిలో తల్లికి వందనం అందుకున్న ఐదు మంది పిల్లలు మరియొక చోట ముగ్గురు పిల్లలు తల్లికి వందనం అందుకున్న వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ గత ప్రభుత్వం కుటుంబంలో కేవలం ఒక విద్యార్థికి మాత్రమే సొమ్ము చెల్లించేదని తెలిపారు.పిల్లలకు యూనిఫారం, పాఠశాల పుస్తకాలు తదితరులు కూడా ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, 16 వార్డు స్థానిక కార్పొరేటర్ విజయ కుమారి , 8 వార్డు కార్పొరేటర్ పరమేశ్వర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.





# “కే ఎం సి యందు ఘనంగా డాక్టర్స్ డే” “



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జూలై 1వ తేదీ నేషనల్ డాక్టర్స్ డే ను పురస్కరించుకొని కాలేజీలోని కౌన్సిల్ హాల్ యందుగురువులు సీనియర్ డాక్టర్స్ ఆదర్శవంతులు”... వైద్య కళాశాలలో టీచింగ్ డాక్టర్స్ కు వారి గురువులు సీనియర్ వైద్యులే ఆదర్శవంతులని వారి అడుగుజాడల్లోనే నేటి విద్యార్థులకు ఉన్నతమైన విద్య అందించడం జరుగుతుందని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కి చిట్టి నరసమ్మ మరియు హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం జూలై 1వ తేదీ నేషనల్ డాక్టర్స్ డే ను పురస్కరించుకొని కాలేజీలోని కౌన్సిల్ హాల్ యందు సీనియర్ వైద్యులు తమ గురువులను ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్లు లు వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. సీనియర్ వైద్యులు డాక్టర్ సుదర్శన్,డాక్టర్. నిరుపమ,డాక్టర్ జిక్కి, డాక్టర్ గఫూర్, డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్. జాహ్నవి, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ గిడ్డయ్య, డాక్టర్ మహేంద్ర కుమార్, డాక్టర్ సీతారామయ్య, లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లు డాక్టర్ హరి చరణ్, డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ రేణుకా దేవి, డాక్టర్ విజయనంద బాబు, డాక్టర్ సింధియా శుభప్రద మరియు వివిధ విభాగాదిపథులు, ప్రొఫెసర్ లు పాల్గొన్నారు.

# అర్హులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తాం..

## రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి టి.జి భరత్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో... కర్నూలు నగరంలో అర్హులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. మంగళవారం ఉదయం స్టేట్ గెస్ట్ హౌస్ లో మంత్రి టి.జి భరత్.. జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్, కర్నూలు తహసిల్దార్ వెంకట రమేష్, అర్బన్ తహసిల్దార్ రవి, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళగిరిలో మంత్రి నారా లోకేష్ ప్రజలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన విధంగా కర్నూల్లో కూడా పంపిణీ చేసేందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. నగరంలోని పంప్ హౌస్ సమీపంలో ఉన్న గూడెం కొట్టాల ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇస్తామని యువగళం పాదయాత్ర సందర్భంగా మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ప్రజలకిచ్చిన హామీ మేరకు వారికి పట్టాలు ఇచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో ఏళ్లుగా నివాసం ఉంటున్న వారికి వారి పేరు మీద పట్టాలు ఇవ్వటానికి ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. గతంలో ఇళ్ల పట్టాలిచ్చిన వారికి స్థలాలు లేవని చాలా మంది తన దృష్టికి తీసుకువచ్చారని.. ఈ వివరాలు తీసుకొని పట్టాలు ఉన్నప్పటికీ స్థలాలు లేని వారికి స్థలాలు చూపించాలని చెప్పారు.



అలాగే బుధవారపేట ప్రాంతంలో నివాసితుల వివరాలు తీసుకొని పట్టాలు ఇవ్వాలని అధికారులకు చెప్పారు. 2014కి ముందు ఈ.తాండ్రపాడులో పట్టాలిచ్చిన ప్రాంతంలో స్థలాలు గుర్తించలేని పరిస్థితి నెలకొందని..ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రి టి.జి భరత్ అన్నారు.వెంకటరమణ కాలనీ మున్సిపల్ వాటర్ వర్క్స్ ఎదురుగా ఉన్న నాలుగున్నర ఎకరాల డాటెడ్ ల్యాండ్ పోలీసు వారి దగ్గర నుండి కర్నూలు ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనుల నిమిత్తం తీసుకోవటానికి కావలసిన చర్యలను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ఏ,బి,సి క్యాంప్ ల ప్రభుత్వ గృహ సముదాయాల్లో శిథిలావస్థకు చేరిన గృహాలను పూర్తిగా తొలగించి చదును చేయాలని ఆ స్థలాలను ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకోవడానికి అనుకూలంగా మార్చాలని ఆదేశించారు.

# రైతులపై భారం మోపే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోండి

## బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి డిమాండ్



నందవరం పల్లె వెలుగు జూలై 1 రైతుల సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి నాంది అవుతుందని పేర్కొంటూ, రైతులపై పంటల బీమా కోసం ప్రీమియం భారం మోపే కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి శ్రీ వీరుపాక్షి రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ముగతి గ్రామంలో ఆయన సగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో రైతు సంక్షేమం కేంద్ర బిందువుగా సాగిందని గుర్తు చేశారు. రైతులపై ఒక్క రూపాయి భారమూ వేయకుండా, ఉచిత పంటల బీమా ద్వారా 54 లక్షల మంది రైతులకు ?7,800 కోట్ల బీమా నగదు నేరుగా ఖాతాల్లో జమ చేయడం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ విశిష్టత. కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, రైతులే ప్రీమియం చెల్లించాలి అని చెబుతోంది. ఇది రైతులను దగా చేయడమే కాకుండా, వారి ఆర్థిక స్థితిని మరింత దిగజార్చే చర్య” అని ఆయన అన్నారు. వర్షాభావంతో అల్లాడుతున్న రైతులకు ఇప్పుడు హెక్టరుకు వేల రూపాయలు చెల్లించమని ఒత్తిడి చేయడం అన్యాయమని, ఈ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. వైయస్ జగన్ రైతుకు అండగా నిలబడ్డ నాయకుడు. ఆయన హయాంలో ఎలాంటి అవినీతి లేకుండా, ఎలాంటి వివక్ష లేకుండా రైతులకు గౌరవం కలిగింది. అదే దారిలో మేం కొనసాగుతాం. రైతుల పక్షాన మా పోరాటం ముమ్మరం చేస్తాం” అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నందవరం మండల ఉపాధ్యక్షులు రాఘవ రెడ్డి,రంగా రెడ్డి,సోమశేఖర్ రెడ్డి,లింగ రెడ్డి, బీముడు, పింజారి రాజాక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. సెఫాలజిస్ట్ ఆరా మస్తాన్‌కు సిట్ నోటీసులు

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) వేగవంతం చేసింది. ఈ కేసులో భాగంగా ప్రముఖ సెఫాలజిస్ట్ ఆరా మస్తాన్‌కు సిట్ అధికారులు మరోసారి నోటీసులు జారీ చేశారు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయంలో విచారణకు తప్పనిసరిగా హాజరు కావాలని ఆ నోటీసుల్లో స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆరా మస్తాన్ వినియోగించిన రెండు మొబైల్ ఫోన్లను గుర్తుతెలియని వ్యక్తులు ట్యాప్ చేసినట్లు సిట్ దర్యాప్తులో గుర్తించింది. ఈ అంశంపై ఆయన నుంచి వివరాలు సేకరించేందుకు గతంలోనే ఒకసారి నోటీసులు పంపారు. అయితే, వ్యక్తిగత పనుల ఒత్తిడి కారణంగా అప్పుడు ఆయన విచారణకు హాజరు కాలేకపోయారు. ప్రస్తుతం ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు దాదాపు కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది.

# రాయలసీమ ప్రాజెక్టులకు తక్షణమే నీటిని విడుదల చేయాలి.

## తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలకు నీటి విడుదల, శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీటి విడుదల చేయాలి. బొజ్జా దశరథరామిరెడ్డి

నంద్యాల ప్రతినిధి. జులై 01. పల్లె వెలుగు తుంగభద్ర ఎగువ కాలువ, దిగువ కాలువలకు నీటి విడుదల చేయకుండా తుంగభద్ర డ్యాం నుండి నదిలోకి నీటిని విడుదల చేస్తున్నారనీ జూన్ 22 నాటికే శ్రీశైలం రిజర్వాయర్ నీటిమట్టం 854 అడుగులకు చేరినా రాయలసీమ ప్రాజెక్టులకు నీటి విడుదల చేయని ప్రభుత్వం తీరుపై రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తపరిచారు. మంగళవారం నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా మాట్లాడుతూ సాధారణంగా రావలసిన రుతుపవనాల కంటే సుమారు 15 రోజులు ముందుగా రాయలసీమలో రుతుపవనాలు ప్రవేశించడంతో గత మే నెలలో



వర్షాలు రాయలసీమలో విస్తారంగా కురవడంతో రైతులలో ఆశలు చిగురించి కేసీ కెనాల్, తెలుగు గంగ, ఎస్ ఆర్ బి సి , ఎల్ఎల్సి ఆయకట్టు కింద లక్ష ఎకరాలకు పైగా పొలాలలో పత్తి, మొక్కజొన్న, సోయాబీన్, మినుము, కంది , వేరుశనగ తదితర ఆరుతడి పంటలను రైతులు సాగు చేశారనీ అయితే వాతావరణ శాఖ అంచనాలకు విరుద్ధంగా రుతుపవనాల గమనం మందగించడంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ పంటలను కాపాడుకోవడానికి శ్రీశైలం రిజర్వాయర్ నుంచి ప్రాజెక్టులకు తక్షణమే నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడం అత్యంత శోచనీయమని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి విమర్శించారు. శ్రీశైలం రిజర్వాయర్ నీటిమట్టం 869.73 అడుగులు చేరినా రాయలసీమ ప్రాజెక్టులకు నీటి విడుదలకు ముందుకు రాని ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తి పేరుతో రిజర్వాయర్ నుంచి దిగువకు నీటి విడుదల చేయడం పట్ల రాయలసీమ పట్ల పాలకుల నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతోందని ఘాటుగా విమర్శించారు. దుర్భిక్ష వాతావరణం నేపథ్యంలో ఎండిపోతున్న పంటలను కాపాడటానికి, శ్రీశైలం రిజర్వాయర్ మరియు తుంగభద్ర డ్యామ్ నుండి రాయలసీమలోని వివిధ రిజర్వాయర్లకు, ప్రాజెక్టులకు తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేసారు. నీటి విడుదలలో రాయలసీమ పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా 2-06-2026 బుధవారం నాడు రాయలసీమ ప్రజాసంఘాలు, అఖిలపక్ష పార్టీల నాయకుల ఆధ్వర్యంలో కర్నూలు జలవనరుల శాఖ కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని బొజ్జా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ప్రజా సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు పాల్గొని రాయలసీమ రైతాంగానికి బాసటగా నిలబడాలని బొజ్జా విజ్ఞప్తి చేసారు.

# భావి జీవితం ఆనందంగా గడపాలి

**ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి**
**నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో పదవి విరమణ పొందిన ప్రతి ఉద్యోగి తమ భావి జీవితం ఆనందంగా గడపాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. మంగళవారం పదవి విరమణ పొందిన ప్రణాళిక బిల్డింగ్ సూపర్వైజర్ ఇ.దామోదర్, చైన్‌మెన్ టి.వి. రమణలను కమిషనర్ సత్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి అని, తరువాతి శేష జీవితాన్ని తమ కుటుంబంతో సుఖ సంతోషాలతో గడపాలని సూచించారు. ఒక్క జూన్ మాసంలో 12 మంది పదవి విరమణ పొందడం తమకు కాస్తా ఇబ్బంది అయినప్పటికీ ఉద్యోగులకు పదవి విరమణ తప్పదన్నారు. పట్టణ ప్రణాళిక విభాగంలో బిల్డింగ్ సూపర్వైజర్ ఇ.దామోదర్, చైన్‌మెన్ టి.వి. రమణ, ప్రధాన విభాగంలో వి.ఆనంద్ బాబు, ప్రజారోగ్య విభాగంలో 9 మంది పారిశుద్ధ్య కార్మికులు పదవి విరమణ పొందినట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఉద్యోగులకు పదవి విరమణ ప్రయోజనాలు పొందేందుకు తమ వంతు కృషి ఎప్పుడూ ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో మేనేజర్ యన్.చిన్నరాముడు, సూపరింటెండెంట్లు సుబ్బన్న, రామక్రిష్ణ, పట్టణ ప్రణాళిక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## వైద్యుల సేవలు అభినందనీయం



నంద్యాల ప్రతినిధి. జూలై 01 . (పల్లె వెలుగు ):డాక్టర్స్ డే సందర్భంగా శ్రీకర్ హాస్పిటల్ డాక్టర్ విజయ్ బాబు నీ మరియు సజీవ నేత్రాలయం డాక్టర్ ఆంజనేయులు కి డాక్టర్ జావిద్ కి సలీం నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ శ్వేత కి శాలువ బొకే అందచేసి హాస్పిటల్ లో స్వీట్లు పంచి డాక్టర్ కు శుభాకాంక్షలు కాంగ్రెస్ నేతలు టౌన్ అధ్యక్షుడు దాసరి చింతలయ్య,జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్ తెలియజేసారు.జిల్లా ఉపాధ్యక్షుడు పబ్బతి అభిరామ్, సీనియర్ మైనారిటీ నాయకులు హమీద్, సమర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.వైద్యులు ప్రజలకు మానవతా దృక్పథంతో సేవలు అందించాలి వారి సేవలు అభినందనీయమన్నారు.అమ్మ జన్మనిస్తే, వైద్యులు పునర్జన్మని ఇస్తారు.వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఓ మహా శక్తిగా ప్రజలకు సేవలు చేస్తున్న వైద్యులకు నమస్కరిస్తూ అందరికీ అంతర్జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా వెంటనే నీళ్లు వదలాలి.





**సుంకేసుల ద్వారా కేసి కెనాల్ కు నీళ్లు ఇవ్వాలి. .**
**ప్రభుత్వం ఆలస్యం చేస్తే రైతు సంఘం ఆధ్వర్యంలో పోతిరెడ్డిపాడు గేట్లు ఎత్తివేస్తాం**
**జూలై 4న పోతిరెడ్డిపాడు గేట్లు ఎత్తుటకు రైతాంగం తరలిరండి**

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం**

రుద్రవరం. పల్లె వెలుగు : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని శ్రీశైలం బ్యాక్ వాటర్ ను పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా విడుదల చేసి నంద్యాల జిల్లాలోని వెలుగోడు, గోరుకల్లు రిజర్వాయర్లు నింపాలని, తెలుగు గంగ, ఎస్సార్ బీసీ, కాలువల ద్వారా నంద్యాల జిల్లాలోని అన్ని ప్రాజెక్టులను మరియు చెరువులను నింపాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా కమిటీ గా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు మరియు చిన్న కంబలూరు గ్రామ రైతులు కలిసి ప్రభుత్వాన్ని కోరారు. ప్రధానంగా శ్రీశైలం రిజర్వాయర్ నీటిమట్టం 854 అడుగులు దాటి పోయినందు వల్ల కృష్ణా జలాలను వాడుకొనే హక్కు ఉన్నందువల్ల వెంటనే ప్రభుత్వం పోతిరెడ్డిపాడు గేట్లు ఎత్తివేసి కృష్ణా జలాలను నంద్యాల తో పాటు రాయలసీమ జిల్లాలకు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 872 అడుగులకు నీటిమట్టం చేరిన కూడా రాష్ట్ర ప్రభుత్వం నీళ్లు విడుదలలో కాలయాపన, నిర్లక్ష్యం చేస్తున్నందువల్ల రాయలసీమ జిల్లాల రైతాంగానికి అన్యాయం జరుగుతుంది. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇరిగేషన్ బోర్డు సమావేశం నిర్వహించి పోతిరెడ్డిపాడు గేట్ల ద్వారా నీళ్లు విడుదల చేయాలని, జూన్ 3 తేదీ లోపల ప్రభుత్వం నిర్ణయం తీసుకొని నీళ్లు విడుదల చేయకపోతే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా రైతులతో కలిసి పోతిరెడ్డిపాడు గేట్ల వద్దకెళ్లి గేట్లు ఎత్తే కార్యక్రమం చేస్తామని, అందుకు నంద్యాల జిల్లాలోని రైతులందరూ జూలై 4న పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వద్దకు తరలి రావాలని రైతాంగానికి పిలుపునిచ్చారు. అలాగే తుంగభద్రా నది సుంకేసుల వద్ద నుండి కేసీ కెనాల్ ద్వారా నీరు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు రామ్ కిట్టు, శివకృష్ణ, గోపాల్, నాగయ్య, బాలు, లింగమయ్య తదితర రైతులు పాల్గొన్నారు.



## నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు నేషనల్ స్కూల్ అవార్డ్



నంద్యాల ప్రతినిధి. జూలై 01 . (పల్లె వెలుగు ):నంద్యాల: ప్రముఖ విద్యా సంస్థ నెరవా టి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు "ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డ్ %-% 2025" ని నేషనల్ స్కూల్ అవార్డ్స్ ప్రతినిధులచే ప్రదానం చేయడం జరిగింది. ఇది విద్యా రంగంలో అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూ, విద్యార్థుల అఖండాభివృద్ధికి కృషి చేస్తున్న నెరవాటి పాఠశాల విజయం పట్ల గౌరవ సూచక గుర్తింపుగా నిలిచింది.ఈ గౌరవాన్ని పొందడంలో ప్రధాన పాత్ర వహించిన మా చైర్మన్ ఎన్. ఆనంద్ గుప్త దూరదృష్టి, మార్గదర్శనం మరియు విద్య పట్ల ఉన్న నిబద్ధత ప్రశంసనీయమైనది. అలాగే డైరెక్టర్ శ్రీ నెరవాటి రోహిత్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యా విధానం ఆధునిక సాంకేతికతతో మేళవించి, నూతనతకు నాంది పలికింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, ప్రిన్సిపాల్ మోమీన్ ఫరాయతుల్లా మాట్లాడుతూ %-% "ఈ అవార్డు మా బోధన సిబ్బంది యొక్క నిస్వార్థ శ్రమ, మరియు విద్యార్థుల యొక్క పట్టుదలకు ఫలితంగా సాధ్యమైంది. ఈ గౌరవం మా పాఠశాల స్థాయిని మరింతగా పెంచడమే కాకుండా, భవిష్యత్‌లో ఇంకా ఎన్నో విజయాలను సాధించేందుకు ప్రేరణనిస్తుంది" అని పేర్కొన్నారు.ఇది కేవలం పురస్కారం మాత్రమే కాదు, మానవీయ విలువలతో కూడిన విద్యను అందించాలనే మా సంకల్పానికి దక్కిన న్యాయమైన గుర్తింపు కూడా అని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

**గడివేముల ఎస్ఐ సి సి నాగార్జున రెడ్డి.**



పల్లె వెలుగుల పత్రిక గడివేముల నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండల పరిధిలో ఉన్న గ్రామాలను ప్రజలకు తెలియజేయునది ఈ మధ్యకాలంలో సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడి చాలామంది అమాయకులు బలవుతున్నారు. వీటి పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి ఇంటర్నెట్ మన జీవితంలో ఒక అంతర్భాగం అయింది, ఆన్లైన్ షాపింగ్ బ్యాంకింగ్ సామాజిక వేదికలు ఒకే క్లిక్ తో సాధ్యమవుతాయి సైబర్ మోసాలు పాల్పడుతున్న మోసగాళ్ళు, మొబైల్ నందు లావాదేవీలు కేవలం పాస్వర్డ్ తోని అయ్యేలా ఉండకూడదు కచ్చితంగా ఫోన్ కు ఓటీపీ లేదా బయోమెట్రిక్ వెరిఫికేషన్ లాంటివి ఉండాలి ఇది మీ ఖాతాకు హ్యాకర్ నుంచి రక్షించబడుతుంది. కొంతమంది సైబర్ నేరగాళ్లు ఆదాయ పన్ను శాఖ అధికారులమని చెప్పుతూ ఫోన్లను ఎట్టి పరిస్థితులను నమ్మొద్దు, ఏ బ్యాంకు అధికారి మీకు ఫోన్ చేసి ఖాతా వివరాలు కార్డు నెంబర్లు అడగరు అనుమానాస్పద సందేశాలు పిఎం కిసాన్, ఏపీకే కిసాన్ యోజన, లాంటి లింకులు ఎట్టి పరిస్థితిలోనూ తెరవకూడదు ఎందుకంటే ఇప్పుడు ప్రభుత్వ పథకాలు తల్లికి వందనం ఇలాంటివి సైబర్ నేరగాళ్ళు ఫోన్లు చేసి మీకు సంబంధించిన ఖాతాకు ఓటిపి ద్వారా రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పి ఒక మెసేజ్ పంపి చెప్పమని అడుగుతారు అలా తెలపడం వలన ఖాతాకు సంబంధించిన నగదు మొత్తము క్షణాల్లో బదిలీ అయ్యే సూచనలు ఎక్కువగా ఉంటాయి అలాంటి వారి పట్ల తగు జాగ్రత్తలు పాటించాలి, రైతులకు సంబంధించిన ప్రభుత్వం అందించే రైతు భరోసా వంటి పథకాలు వచ్చే సమయంలో సైబర్ నేలగాలు కచ్చితంగా అప్రమత్తమవుతారు, వీటిపట్ల జాగ్రత్తలు పాటించాలి లేదంటే 1930కు సైబర్ క్రైమ్ సంబంధించిన ఫోన్ నెంబర్ కు ఫిర్యాదు చేస్తే సంబంధించిన అధికారులు తగు సూచనలు సలహాలు తెలియజేస్తారు అని ఎస్సై సిసి నాగార్జున్ రెడ్డి తెలిపారు.


## భక్తులతో మర్యాదపూర్వకంగా మెలగాలి..

**ప్రసాదల తయారీలో నాణ్యతను పాటించాలి..**
**డిప్యూటీ కమిషనర్ గురు ప్రసాద్..**





మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రానికి దైవదర్శనార్థం వచ్చే భక్తులతో మర్యాదపూర్వకంగా మెలగాలని, ప్రసాదల తయారీలో నాణ్యతను పాటించాలని జిల్లా దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ గురు ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మహానంది క్షేత్రంలోని రూ.50,20 టికెట్ల కౌంటర్లను తనిఖీ చేసి, ఆలయ పరిసరాల్లో శానిటేషన్, క్యూ లైన్లను పరిశీలించారు. అనంతరం క్షేత్రంలో ప్రతినిత్యం భక్తులకు సమర్పించే ప్రసాద వితరణ కార్యక్రమాన్ని పరిశీలించి, ప్రసాదం స్వీకరించి పలు సూచనలు చేశారు. మినీ గోకులం వద్ద గోగ్రాసం భక్తులకు ఏ విధంగా విక్రయిస్తున్నారని ఆరా తీశారు.తదనంతరం లడ్డూ, పులిహోరను పరిశీలించి, ప్రసాదాల నాణ్యతను చూసి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా పడితరం స్టోర్లను పరిశీలించి, అక్కడ ఉండే సరుకుల నాణ్యతను చూసి స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేవదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఉండే 36 ప్రధాన ఆలయాలను పరిశీలించేందుకు ప్రత్యేక అధికారులుగా డీసీలను నియమించడం జరిగిందన్నారు. ఒక్కొక్కరికి నాలుగు నుంచి ఐదు ఆలయాలు చొప్పున కేటాయించారని, అందులో భాగంగా కర్నూలు జిల్లా డిప్యూటీ కమిషనర్ ఐన నన్ను మహానంది ఆలయంలో నిత్యం స్వామి, అమ్మవార్లకు జరిగే కైంకర్యాలు, భక్తుల వసతులు పరిశీలించేందుకు నియమించారన్నారు. మహానంది ఆలయంలోని క్షేత్ర పరిసరాల్లో శానిటేషన్, దర్శనం క్యూలైన్లు, భక్తులతో అర్చకుల ప్రవర్తన, క్షేత్ర పరిసరాలు, నిత్యాన్నదాన వసతి, ఆలయ పరిసరాల్లో దుకాణదారులు భక్తులకు అమ్మే వస్తువుల విక్రయాల ధరలు పరిశీలించామన్నారు. నెలలో 15 రోజులకు ఒకసారి క్షేత్రాన్ని పరిశీలించి తనిఖీలు నిర్వహించి, అధికారులకు సూచనలు సలహాలు ఇస్తామని, అవి సరిచేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పరిశీలనలో భాగంగా సలహాలు సూచనలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు కూడా తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి, ఏఈఓ మధు, సూపరిండెంట్లు శశిధర్ రెడ్డి, నీలకంఠం రాజు, తదితరులు పాల్గొన్నారు.



## భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలి

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జులై 1: భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా రైతులు ఎరువులు వాడాలని నంద్యాల వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఆంజనేయ డిఆర్సి ఏడి చెన్నయ్య అన్నారు. మంగళవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పెద్ద దేవలాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయాధికారి పవన్ కుమార్ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు భూసార పరీక్ష ఆధారిత ఎరువులు మాత్రమే వాడాలని విచక్షణారహితంగా ఎరువులు వాడటం వలన పంటకు చీడపీడలు ఆశించే నష్టం చేకూరుస్తున్నని, సిఫారసు మేర ఎరువులు వాడాలని రైతులను వారు కోరారు. రైతులు విత్తనాలను అధికృత డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని కొనుగోలు అనంతరం రసీదులు పంట కలం పూర్తయింతవరకు జాగ్రత్త పడతారని అన్నారు. వ్యవసాయ అధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ ఆటోలో లేదా ఇతర వాహనాల ద్వారా గ్రామాలకు వచ్చి అనధికారంగా విత్తనాలు పురుగుమందులు లేదా బయోలు అమ్ముతుంటే అట్టి వారిని గ్రామంలో నిలి పివేసి వ్యవసాయ శాఖ లేదా పోలీసు వారికి సమాచారం అందజేయాలని కోరారు. మండలంలో సమృద్ధిగా యూరియా నిల్వలు ఉన్నాయని రైతులు ఆందోళన పడవద్దు అని వ్యవసాయాధికారి తెలిపారు. కౌలు రైతులకు కౌలు గుర్తింపు హక్కు పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం చేత శైలం మొక్కజొన్న పంటను పరిశీలించి రెండు శాతం యూరియా ద్రావణాన్ని పిచ్చికారి చేసుకొని బెట్ట నుండి పంటను కాపాడుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తారణ సిబ్బంది సుహాసిని గ్రామ సర్పంచి పెద్దన్న రైతులు కృష్ణారెడ్డి,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు



## నట్టల నివారణ కార్యక్రమాన్ని వినియోగించుకోండి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 1 : గొర్రెలు మరియు మేకలకు గాను నిర్వహించే నట్టల నివారణ కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు చిన్న దేవలాపురం కడమల కాలువ గ్రామాలలో పార్నపల్లె పశు వైద్యాధికారి జోష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను చేపట్టారు. ప్రస్తుతం వర్షాకాలం కావడం వల్ల గొర్రెలకు మేకలకు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ముందు జాగ్రత్తగా గ్రామాలలో పశు వైద్య శిబిరాలు నిర్వహించి నట్టల నివారణ మందు లను గొర్రెలకు మేకలకు తాగించడం జరుగుతుందని గొర్రెల కాపరులు విషయాన్ని గమనించి నట్టల నివారణ కార్యక్రమాలను వినియోగించుకోవాలని పశువైద్యాధికారి విజ్ఞప్తి చేశారు.

# 24 వ సంఘ వార్షికోత్సవములు ఘనంగా జరుపుకున్న

# మిలీనియం బాప్టిస్ట్ చర్చ్ల





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూల్ నగరంలోని ఉద్యోగ నగర్ లో ఉన్నటువంటి మిలీనియం బాప్టిస్ట్ చర్చి నందు 24వ సంఘ వార్షికోత్సవ ఆరాధన మరియు 22వ బైబిల్ ట్రైనంగే, సిటిహెచ్ కోర్స్ వారి గ్రాడ్యుయేషన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా దైవసందేశమ అందించుటకు తెలంగాణ రాష్ట్రం, వనపర్తి జిల్లా, అమిరచింత మండలం హెడ్ క్వార్టర్స్ లో వున్న కర్మేలు ఎం.బి. సంఘకాపరి. రెవ. %వీ.వా%. హ్యాపీ పాల్ వచ్చి దైవ సందేశం అందించినారు అనంతరము మిలీనియం బాప్టిస్ట్ చర్చి సెమినరీ ప్రిన్సిపల్. రెవ.డా. బి. మణిమంజుల. గ్రాడ్యుయేషన్ విధ్యార్థులకు సర్టిఫికేట్స్ అందించారు. అనంతరం సంఘం సభ్యులు ప్రభుత్వ ఉద్యోగము నందు పదవి విరమణ పొందిన సంఘ సెక్రెటరీ అన్నెపోగు చంద్రశేఖర్ మరియు శ్రీమతి. జెడ్ సుశీలమ్మను సంఘం ఘనంగా సన్మానం చేసినారు ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో మిలీనియం బాప్టిస్ట్ చర్చి సంఘ కుటుంబములు 150 పాల్గొనిరి. 500 మంది ప్రజలు వచ్చి దైవ సందేశం విన్నారు అనంతరం మిలీనియం బాప్టిస్ట్ సంఘ ఫౌండర్ క్రీస్తు రత్న సేవా విభుషన్

**క్రైస్తవ విశిష్ట రత్న** రెవ.డా. కె.జె. విజయ్ కుమార్ సినియర్ ఫాస్టర్ మాట్లాడుతూ దైవసేవే పరమావధిగా 40 సంవత్సరంల నుండి దైవ సేవలో ఉన్నానని క్రీస్తు సువార్త ధ్యేయంగా సేవ చేస్తున్నానని కర్నూల్ నగరంలో ఉన్న షరీన్ నగర్ ఉద్యోగ నగర్ లో ఉన్న క్రైస్తవ కుటుంబాలకు క్రీస్తు సువార్తను అందించాలని 24 సంవత్సరముల క్రిందట ఉద్యోగ నగర్ లో ఈ మిలీనియం బాప్టిస్ట్ సంఘము ప్రారంభించడం జరిగింది అని 30 కుటుంబముల తో ప్రారంభించిన ఈ సంఘం ఈరోజు 150 మంది కుటుంబాలతో దేవుని ఆశీస్సుల వలన అభివృద్ధి చెందిందని ఈ సేవ తనతో ఆగిపోకుండా ఉండాలని తన కుమారుని కూడా దైవ సేవకే అంకితం చేశాననీ దేవుని ఆశీస్సులతో ఒక సంఘంగా ప్రారంభించిన ఈ మిలీనియం బాప్టిస్ట్ సంఘం దేవుని ఆశీస్సులతో ఐదు అనుబంధ సంఘాలను ఏర్పరచుకొని దైవ సువార్తను ప్రకటిస్తున్నామని మిలీనియం సంఘం స్థాపించిన రెండవ సంవత్సరం నుండి బైబిల్ ట్రైనింగ్ కోర్సులను కూడా ప్రారంభించి తన ఆధ్వర్యంలో ఇప్పటివరకు 1050 మంది వరకు దైవ సేవకులుగా మరియు సంఘ కాపరులుగా తీర్చిదిద్ది సంఘ పరిచర్య చేసే విధంగా వారిని పంపించడం జరిగిందని డా.కే.జే విజయ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమం కేజే విజయ్ కుమార్ అధ్యక్షతన ఘనముగా జరగనది. ఇందులో అసోసియేట్ సంఘ కాపరి వైస్-ప్రెసరెంట్ జె పౌలు సంఘ పెద్దలు, జి. సుంకన్న, జి. శ్యాం సుందర్ రావు, కె. శాంతిరాజు, పి.ప్రసాద్. వి.రాజు. విజయ్ కుమార్ గిలిగింత వినుకొండ సుధీర్ బాబు పాల్గొన్నారు





## యోగాంధ్ర పోటీలలో విజేతలైన విద్యార్థులను అభినందించిన కలెక్టర్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జిల్లాస్థాయి యోగాంధ్ర పోటీలలో విజేతలైన 19 విద్యార్థులను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష మంగళవారం కర్నూలులోని తన క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్

**రంజిత్ భాషా మాట్లాడుతూ** విద్యార్థులు ప్రతిరోజు దినందిక జీవితంలో యోగా సాధన అంతర్భాగం చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజు విద్యార్థులు యోగ సాధన చేయడం కోసం ప్రత్యేకంగా సెంటర్ ను ఏర్పాటు చేస్తానని అన్నారు.ఆ దిశగా సంబంధిత అధికారులకు సైతం ఆదేశాలు ఇచ్చారు నెల రోజుల పాటు జరిగిన యోగాంధ్ర కార్యక్రమాలలో చిన్నారులు ఇచ్చిన ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయని అన్నారు.జిల్లా స్థాయిలో వివిధ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి ఎంపికై విజయవాడలో జరిగిన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. కర్నూలు నగరానికి చెందిన జాతీయ స్థాయి యోగా భూషణ్ అవార్డు గ్రహీతలైన యోగా గురువులు అవినాష్ శెట్టి,డాక్టర్ ఎస్ ముంతాజ్ బేగం లను జిల్లా కలెక్టర్



సెట్కూర్ సీఈఓ డాక్టర్. వేణుగోపాల్ ,జెడ్పి సీఈవో నాసర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యోగ సంఘం రాష్ట్ర కార్యదర్శి అవినాష్ శెట్టి,డాక్టర్ ప్రసాద్, ముని స్వామి,జిల్లా యోగ సంఘం సభ్యులు గణేష్, లు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి..



## రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. నగరంలోని ఆయన కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన ముఖ్య సమావేశం నిర్వహించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంపై మంత్రి టి.జి భరత్ వారికి దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేశామన్నారు. ప్రజలకు మంచి చేయడం ఒక భాగమైతే.. చేస్తున్న మంచి కార్యక్రమాలను ప్రజలకు అర్థమయ్యేలా చెప్పడం మరొక భాగమన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ వార్డుల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలన్నారు. అధికారంలోకి వచ్చాక పింఛన్ పెంచి ఇచ్చామని, దేశంలో ఎక్కడా లేని విధంగా తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నామన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, అన్నా క్యాంటిన్ల ద్వారా రూ.5కే భోజనం పెడుతున్నామని, ఏడాదిలోనే తొమ్మిదిన్నర లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. ఈ కంపెనీల వల్ల రాబోయే రోజుల్లో లక్షలాది ఉద్యోగాలు వస్తాయన్నారు. ఇక కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చేందుకు తాను అహర్నిశలు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వార్డుల్లో 250కిపైగా విద్యుత్ పోల్స్ మార్చినట్లు చెప్పారు. ఒకదాని తర్వాత మరొక సమస్య పరిష్కరిస్తూ ముందుకు వెళుతున్నామన్నారు. గుజరాత్ రాష్ట్రంలో మాదిరిగా మన రాష్ట్రంలో కూడా ప్రభుత్వం స్థిరంగా కొనసాగితే దేశంలోనే మన రాష్ట్రం అభివృద్ధిలో ముందంజలో నిలుస్తుందన్నారు. ఈ విషయాలన్నీ ప్రజలకు ఇంటింటికీ వెళ్లి వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీ క్యాడర్ మొత్తం ఇప్పటి నుండి ఈ కార్యక్రమాన్ని ప్రతి రోజూ చేయాలన్నారు. నాయకుల పనితీరును బట్టి రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో సీట్లు ఇచ్చే విషయంలో పరిగణలోకి తీసుకోవడం జరుగుతందన్నారు. కష్టపడే వారికి పార్టీలో గౌరవం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, కార్పొరేషన్ల డైరెక్టర్లు ముంతాజ్, సంజీవలక్ష్మి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నంద్యాల ఎల్ఐసి కార్యాలయంలో ఘనంగా ఏ ఐ ఐ ఈ ఏ. ప్లాటినం జూబ్లీ వేడుకలు.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో మంగళవారం ఎఐఐఇఎ (ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్) 75 వ ఆవిర్భావ దినోత్సవం ప్లాటినం జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఐసి ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షురాలు హరిప్రియ యూనియన్ జండాను ఆవిష్కరించారు. సంఘం నాయకుడు ఏ రమేష్ బాబు మాట్లాడుతూ ఏఐఐఈఏ గత ఏడు దశాబ్దాల సుదీర్ఘ ప్రయాణంలో సంస్థ ప్రగతి ఉద్యోగుల భవిష్యత్తు కోసం విశేష కృషి చేసిందన్నారు. ఎల్ఐసీ ఆవిర్భావంతోపాటు దేశవ్యాప్తంగా అది పటిష్ట పడాలని భారత ఆర్థిక వ్యవస్థకు ఒక చోదక శక్తిలా ఏర్పడాలని నిరంతరం ఉద్యోగులను పురమాయిస్తూ వచ్చింది. అడ్మినిస్ట్రేటివ్ పనికి మాత్రమే సంబంధించిన ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ నూతన వ్యాపార సేకరణలో నిమగ్నమై ఉండే ఫీల్డ్ ఫోర్స్, ఏజెంట్లను అనేక సందర్భాల్లో కదిలిస్తూ, సర్వీసింగ్ ఫోర్ట్ నైట్లను, నూతన వ్యాపార సేకరణకు కార్యక్రమాలను పిలుపునిచ్చింది. మెగా బిజినెస్ డే అను పేరు పైన నూతన వ్యాపారంలో దేశవ్యాప్త రికార్డు నెలకొల్పడానికి మేనేజ్మెంట్తో కలిసి తనవంతు కృషిచేసి ఎల్ఐసి ఇండియా గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదించేలా చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ భువనేంద్ర, కోశాధికారి, పిసి రామకృష్ణుడు, వెంకట రాముడు, శేషగిరి రావు, శాకీర్ , పాల్గొన్నారు.

## యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను తనిఖీ చేస్తున్న కర్నూలు పోలీసులు ...





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు ఈవ్ టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారి పై జిల్లా పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని పోలీసు అధికారులు హెచ్చరించారు. జిల్లాలోని ఆయా కళాశాలల వద్ద యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను తనిఖీ చేస్తున్నారు. ఈవ్ టీజింగ్ , ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా యాంటీ ఈవ్ టీజింగ్ ను అరికట్టాలనే ఉద్దేశ్యంతో , విద్యార్థినులపై జరిగే అసభ్య ప్రవర్తనలను పూర్తిగా నియంత్రించాలనే సంకల్పంతో వివిధ పాఠశాలలు, కళాశాలల వద్ద ఈవ్ టీజింగ్ ను అరికట్టడం కోసం ప్రతి రోజు జిల్లా వ్యాప్తంగా 36 ఈవ్ టీజింగ్ బీట్స్ విధులు నిర్వర్తిస్తున్నారు. ఈవ్ టీజింగ్ ను అరికట్టేందుకు ప్రత్యేకంగా డ్రోన్ కెమెరాలను కూడా వినియోగిస్తున్నారు. ఇప్పటివరకు ఈవ్ టీజింగ్ పాల్పడే వారి పై నిఘా ఉంచి 17,467 మందిని జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్లలో పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ బీట్స్ పోలీసులు కౌన్సిలింగ్ చేశారు.

## సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికి" కార్యక్రమం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** "సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికి" కార్యక్రమం లో భాగంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయడం పై పాణ్య%శీ% ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి నేడు మాధవి నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఓర్వకల్లు,కల్లూరు మండలాలు,కల్లూరు అర్బన్ 16 వార్డ్ ల ఇంచార్జి లు, యూనిట్ ఇంచార్జి లు,క్లస్టర్ ఇంచార్జి లు,మండల కన్వీనర్లు, ముఖ్య నాయకులకు ఈ సమావేశ%శీ% నిర్వహించి గ్రామ స్తాయి లో,అర్బన్ వార్డు లలో సుపరి పాలన లో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే చరిత రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు,టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ పాణ్యం నియోజకవర్గం పరిశీలకులు అదేన్న ,రాష్ట ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్,కల్లూరు మండల అధ్యక్షుడు రామాంజనేయులు,ఓర్వకల్లు మండలం అధ్యక్షుడు గోవింద్ రెడ్డి,మరియు కల్లూరు,ఓర్వకల్లు మండలాలు,కల్లూరు అర్బన్ వార్డ్ ఇంచార్జి లు,యూనిట్ ఇంచార్జి లు,క్లస్టర్ ఇంచార్జి లు,ముఖ్య నాయకులు ఈ సమావేశం లో పాల్గొన్నారు



# పోక్సో కేసులో ముద్దాయికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష , రూ. 25 వేలు జరిమాన

**మైనర్ బాలిక పట్ల అఘాయిత్యం కు పాల్పడిన ఘటనలో శిక్ష ఖరారు.**
**కర్నూలు జిల్లా స్పెషల్ ఫోక్సో కోర్టు తీర్పు వెలువరింపు.**
**గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ బలోపేతం .**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పర్యవేక్షణలో కర్నూలు పోలీసులు ముద్దాయిలకు కఠిన శిక్షల కై గట్టి చర్యలు చేపట్టారు.

నిందితుడు షేక్ చాంద్ బాషా (21 సం.రాలు) , అమరావతి నగర్, ఆదోని పట్టణం, కర్నూలు జిల్లా కు చెందిన వాడు. కూలీ పని చేస్తూ జీవనం సాగించేవాడు .

నిందితుడు షేక్ చాంద్ భాషా ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి ఒక మైనర్ బాలిక పట్ల అఘాయిత్యం కు పాల్పడ్డాడు. కర్నూలు జిల్లా , పత్తికొండ పట్టణం కు చెందిన మైనర్ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు 2021 ఫిబ్రవరి 7 వ తేదీన పత్తికొండ యుపిస్ పోలీసు స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 64 / 2021 %బ/ం 366 (ఆ) , 376(2)(×)(ఛీ) ఌజ ఖఅఐ ాఐఫ 6 శీట తీ/ఌ 17 శీట% పోక్సో యాక్ట్ 2012 నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టారు. అప్పటి డోన్ డిఎస్పీ వై. శ్రీనివాస రెడ్డి దర్యాప్తు చేపట్టి సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. అన్ని కోణాల్లో విచారించి , నేరం రుజువు కావడంతో కర్నూలు జిల్లా స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి ఇ.రాజేంద్రబాబు నిందితుడుకు షేక్ చాంద్ భాషా కు 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష , రూ. 25 వేల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించారు. జరిమానా కట్టని యెడల 6 నెలలు జైలు శిక్ష పొడగిస్తారని తెలిపారు. తక్కువ కాల వ్యవధిలోనే ఈ కేసులో ట్రైల్‌ను పూర్తిచేసి సకాలంలో సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టుటకు కృషి చేసిన పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య ను, పత్తికొండ యుపిఎస్ సిఐ జయన్న లను ఎస్పీ అభినందించారు. ఈ కేసులో క్రియాశీలంగా వ్యవహరించి ముద్దాయికి శిక్ష పడటంలో కృషి చేసిన స్పెషల్ పి.పి సి . వి శ్రీనివాసులు, దర్యాప్తు అధికారి డోన్ డిఎస్పీ వై. శ్రీనివాస రెడ్డి , పత్తికొండ కోర్టు కానిస్టేబుల్స్ పి.ఎమ్. డి హానీఫ్ లను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ అభినందించారు. మహిళలు, చిన్న పిల్లల పట్ల లైంగిక వేధింపులు, అఘాయిత్యాలకు పాల్పడే వారికి కోర్టు తీర్పు ఒక గుణపాఠం కావాలని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పేర్కొన్నారు.



# కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలి.





పల్లె వెలుగు నంద్యాల. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తో పాటు నంద్యాల శాసనసభ్యులు మంత్రి ఎన్ఎండి ఫరూక్ చేపట్టిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలు ను కూడా రేపటినుండి ప్రారంభం కానున్న సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు అందరూ భాగస్వామ్యులు అయి వివరించాలని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. నంద్యాల పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ఏర్పాటుచేసిన సుపరిపాలన లో తొలి అడుగు సన్నాహక సమావేశానికి నంద్యాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు . ఈ సందర్భంగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అయిదు సంవత్సరాల పాలనలో రాష్ట్రం అన్నివిధాలుగా నష్ట పోయిందని, రాష్ట్రాన్ని అప్పులు మయం చేసి, అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారన్నారు . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ఈ ఏడాది కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనకున్న అపారమైన అనుభవంతో, కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలో నిర్వీర్యం అయిన వ్యవస్థలను గాడిలో పెట్టి రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపారన్నారు . ఒకవైపు అబివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ, మరో వైపు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు . రాజధాని అమరావతిని పునః నిర్మాణం చేయడంతో పాటు, రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నారన్నారు . జులై 2 వ తేదీ (రేపటి) నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమములో నంద్యాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు అందరూ భాగస్వామ్యులు అయ్యి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమములో భాగంగా ఇంటింటికీ వెళ్ళి, గత ఏడాదిగా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించడంతో పాటు, వారి సమస్యలను తెలుసుకొని, వాటిని నా దృష్టికి తీసుకొని వచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు . అదేవిధంగా గత ఏడాదిగా నంద్యాల శాసనసభ్యులు , మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఈ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి మరియు సేవా కార్యక్రమాలు ను కూడా ఇంటింటికీ వెళ్లినప్పుడు వారికి వివరించాలని కోరారు. ఈ సమావేశంలో ఓటర్ వెరిఫికేషన్ నంద్యాల పార్లమెంటు కోఆర్డినేటర్ మధు సుధాకర్ , తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మెట్ల భాస్కర్ రెడ్డి , నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి , పట్టణ అధ్యక్షుడు ఖలీల్ , మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ యాదవ్ , నియోజకవర్గ నలుమూలల నుండి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేర నియంత్రనే లక్ష్యంగా అందరూ పని చేయాలి





**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్.**
**కేసుల దర్యాప్తులో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించాలి.**
**జిల్లా వ్యాప్తంగా రాత్రి గస్తీని పటిష్ట చేయాలి.**
**మహిళలు/చిన్నారులపై జరిగే నేరాల నివారణకు ప్రతిష్ట చర్యలు తీసుకోవాలి.**

పల్లె వెలుగు నంద్యాల. నేడు నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రనే లక్ష్యంగా పని చేయాలని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అధికారులను ఆదేశించారు. ఈ సంధర్బంగా జిల్లాలోని నంద్యాల ,ఆళ్లగడ్డ ,ఆత్మకూరు, డోన్ డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో మాట్లాడుతూ వారి వారి పోలీస్ స్టేషన్లలో ఉన్న పెండింగ్ కేసుల గురించి జిల్లా ఎస్పీ సమీక్షించి ఆరా తీశారు. కేసుల పెండింగ్ కు గల కారణాలను, కేసుల దర్యాప్తులో తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సలహాలు, సూచనలు చేశారు. నేర నియంత్రణలో కేసుల దర్యాప్తులో అత్యాధునిక సాంకేతికతను వినియోగించి నేరాల కట్టడికి పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ లో నమోదయ్యే ప్రతి కేసు వివరాలను క్షుణ్ణంగా సి సి టి ఎన్ ఎస్ లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని అన్ని వివరాలు నమోదు చేయడం వలన కేసుల పూర్తి సమాచారం తెలుస్తుందని అది అందరికీ ఉపయోగపడేలా దోహదం చేస్తుందన్నారు. గ్రేవ్ కేసులు, యు ఐ కేసులు, పి టి కేసులు, మర్డర్, సైబర్ క్రైమ్, ఫోక్సో, మిస్సింగ్ కేసులు ,ఎస్సీ ఎస్టీ కేసులపై ఆరా తీస్తూ వాటి దర్యాప్తు పురోగతిపై ప్రత్యేక దృష్టి ఉంచాలని,ప్రాధాన్యత గల కేసులలో ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా భాదితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా రాత్రి గస్తీలు పటిష్టం చేయాలని, రాత్రి వేళలో అనుమానాస్పదంగా అనవసరంగా బయట సంచరించే వారిపై మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ద్వారా వేలి ముద్రలను సేకరించి, వాటిని నేర రికార్డులతో సరిపోల్చి నేరగాళ్ళను పట్టుకోవాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్ పై ప్రత్యేక దృష్టి ఉంచాలని ప్రతిరోజు విజిబుల్ పోలీసులలో భాగంగా తనిఖీలు నిర్వహిస్తూ గంజాయి, అక్రమ మద్యం, పిడిఎస్ రైస్ మొదలగునవి అక్రమ రవాణా జరగకుండా నిరోధించాలని బహిరంగ మద్యపానం, డ్రంక్ అండ్ డ్రైవ్ ,మైనర్ డ్రైవింగ్ లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు, ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో,రోడ్డు మలుపులలో రేడియం స్టిక్కర్స్, బారికేడ్స్, జిగ్ జాగ్ డ్రమ్స్ , స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని, రోడ్డు మలుపుల వద్ద అడ్డుగా ఉన్న ముళ్లపదలను తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు. మిస్సింగ్ కేసులు, పోక్సో, మహిళల పై జరిగే నేరాల నివారణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఇటువంటి కేసుల గురించి సిబ్బందికి బ్రీఫింగ్ చేస్తూ అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి మంద జావళి ఆల్ఫోన్స్ ఐపీఎస్ ,అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు , సాయుధ బలగాల అదనపు ఎస్పి జి. చంద్రబాబు , ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ కుమార్ , ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ ,జిల్లాలోనిఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన.. మరో మూడు రోజులు వానలే!

బంగాళాఖాతంలో ఏర్పడిన వాతావరణ పరిస్థితుల కారణంగా తెలుగు రాష్ట్రాల్లో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇప్పటికే కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనానికి తోడు, ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉండటంతో పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు వేర్వేరుగా హెచ్చరికలు జారీ చేశారు.

**తెలంగాణలోని 19 జిల్లాలకు అలర్ట్** ఈ వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలంగాణకు ప్రత్యేకంగా వర్ష సూచన జారీ చేసింది. రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్రంలోని 19 జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. వర్షంతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు కూడా వీస్తాయని అధికారులు హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. **ఉత్తరాంధ్రపై అధిక ప్రభావం** అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఇదే తరహా వాతావరణం కొనసాగుతుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ముఖ్యంగా బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్ తీరాలకు సమీపంలో అల్పపీడనం ఏర్పడుతున్నందున, దీని ప్రభావం ఉత్తరాంధ్రపై ఎక్కువగా ఉంటుందని తెలిపింది. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని అంచనా వేసింది.

# డాక్టర్స్ డే సందర్భంగా గిరిజన తండాలో నిర్వహించిన మెగా వైద్య శిబిరం సూపర్ సక్సెస్...



ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 1 పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండలంలోని బాచేపల్లి గిరిజన తాండ గ్రామంలో మంగళవారం సాయంత్రం ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి మెమోరియల్ హాస్పిటల్ వారి సౌజన్యంతో డాక్టర్స్ డే సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. హాస్పిటల్ ఎండి డాక్టర్ సారెడ్డి నరసింహారెడ్డి ఆదేశాల మేరకు .. స్పెషలిస్ట్ డాక్టర్ల బృందం గ్రామానికి విచ్చేసి సుమారు 250 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఆయా వ్యాధులకు సంబంధించిన మందులను కూడా అందజేశారు. ఈ మెగా వైద్య శిబిరంలో ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ టి ఎన్ లక్ష్మిరెడ్డి, కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ చంద్రిక, ప్రముఖ డయాబెటిక్ వ్యాధి నిపుణులు డాక్టర్ యశ్వంత్ రెడ్డి, గైనకాలజిస్ట్ డాక్టర్ అనీషా తదితరులు రోగులను పరీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత వర్షాకాలంలో అంటూ వ్యాధుల బారిన ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కలుషిత నీరు కలుషిత ఆహారానికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హాస్పిటల్ ఎండి డాక్టర్ నరసింహారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో హాస్పిటల్ ఫార్మాసిస్టు మధుసూదన్ , ఆప్తమాలజిస్ట్ అజయ్, నాయక్, రవి,బబ్లు, పాల్గొన్నారు

# అహోబిలం దేవస్థానం ప్రధాన అర్చకులకు ఆగమ విద్యున్ మణి బిరుదు ప్రధానం..



ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 1 పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం దేవస్థానంలో ప్రధానార్చకులుగా విధులు నిర్వహిస్తున్న కిడాంబి వేణుగోపాల్ స్వామికి అత్యంత అరుదైన పురస్కారం లభించింది. తమిళనాడులోని శ్రీరంగం క్షేత్రంలో అహోబిల మఠం 46 వ పీఠాధిపతి శ్రీ వన్ శఠగోప శ్రీ రంగనాథ యతీంద్ర మహదేశిఖన్ స్వామి వారి 70 వ జయంతి.. మరియు భీమరధ శాంతి సందర్భంగా 2 వేల మంది వేద పండితులతో పది రోజులు పాటు నిర్వహించిన వేద విద్వాంసుల సభలో అత్యంత ప్రతిభ కనబరిచిన అహోబిలం ప్రధానార్చకులు కిడాంబి వేణుగోపాల్ స్వామి చూపిన ప్రతిభకు ఆగమ విద్యున్ మణి బిరుదును, ప్రశంశ పత్రం , బంగారు డాలర్, నగదు అవార్డులను ఆయనకు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు వేణుగోపాలస్వామి మీడియాతో మాట్లాడుతూ పీఠాధిపతి వారి జయంతి ఉత్సవాలలో తనకు గుర్తింపు లభించడం ఎంత గర్వకారణంగా ఉందని ఆయన తెలిపారు. శ్రీ స్వామి వారు 72 మంది వేద విద్వాంసులకు అవార్డులో ఇచ్చి సత్కరించారని అందులో తాను ఒకరిని ఆయన తెలిపారు.

# రాష్ట్ర క్రైస్తవుల ఆత్మగౌరవ పోరాటాన్ని గుర్తించండి

కడప ఇన్చార్జ్ పల్లె వెలుగు జూలై 1 షెడ్యూల్డ్ కులాల,హిందూ మతం నుండి క్రైస్తవంలోకి మారిన మేము రిజర్వేషన్లు వదులుకుని బిసిసి, మైనారిటీ క్రైస్తవులుగా జీవిస్తున్నాము. ఏ ప్రభుత్వంలోనూ, ఏ రాజకీయ పార్టీలోనూ మాకు న్యాయం జరగడం లేదని శారోన్ మెడికల్ అడ్వాన్స్ మెంట్ %డ%రిలీఫ్ ట్రస్టు ఛైర్మెన్ పండింటి డేవిడ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల నుండి క్రైస్తవంలోకి మారిన, క్రైస్తవులుగా గత 70 సంవత్సరాలుగా ఓటు బ్యాంకుగానే మిగిలిపోయాము. రాజకీయ పార్టీలు గుర్తించని వ్యక్తులుగా సమాజంలో మిగిలిపోయాము. 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ద్వారా అప్పటి కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల నుండి క్రైస్తవంలోకి మారిన వారిని బిసిసి,లుగా మార్చింది. బిసిసి,క్రైస్తవులము ఇతర బిసి, వారి దృష్టిలో లేము, బిసిసి, క్రైస్తవులము ఇతర మైనారిటీ వారి దృష్టిలో లేము, బిసిసి,క్రైస్తవులము లోకం దృష్టిలో ఎస్సీలమే,మేమున్న పల్లెలలో మాల, మాదిగలు గానే పరిగనిస్తారు కానీ ప్రభుత్వ దృష్టిలో బిసిసి, క్రైస్తవులము ఎస్సీ లముకాదు, క్రైస్తవ రాజు లముఅందరికీ సామాజిక న్యాయం జరిగినా క్రైస్తవుల(రాజులకు) కు మాత్రం సామాజిక న్యాయం జరగడం లేదు. ఇప్పటికీ మేము లోకం దృష్టిలో రాజకీయంగా అంటరానివారిగానే మిగిలిపోయాము. మా హక్కులను ప్రభుత్వ సారధుల దృష్టికి తీసుకువస్తున్నాము. క్రైస్తవులకు స్వేచ్ఛగా సువార్తను ప్రకటించుకునే అవకాశం కల్పించాలి. బలవంతపు మతమార్పిడి చట్టాల పేరుతో క్రైస్తవులను వేధించరాదు. బిసిసి,మైనారిటీ క్రైస్తవులకు ఉన్న 1% రిజర్వేషన్ ను 8 % గా పెంచాలి,బిసిసి, ( మైనారిటీ క్రైస్తవులకు ఎమ్మెల్సీ మరియు ఎమ్మెల్యే పదవులు కేటాయించాలి. మైనారిటీ కమిషన్ చైర్మన్ పదవి క్రైస్తవులకు కేటాయించాలి. మైనారిటీ క్రైస్తవులకు 2 ఎంపీ పదవులు,4 ఎమ్మెల్యే పదవులనుకే?

## అని లోకల్ బాడి ఎలక్షన్స్ లో బి సి సి వర్గం వారికి రిజర్వేషన్స్ కల్పించాలి



బిసిసి మైనారిటీ క్రైస్తవులకు మాత్రమే క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ లో డైరెక్టర్ల పదవులు కేటాయించాలి (గతంలో హిందువులకు కేటాయించారు).క్రిస్టియన్ బైబిల్ యూనివర్సిటీని నెలకొల్పాలి.బిసిసి మైనారిటీ క్రైస్తవులకు షెడ్యూల్డ్ కులాలకు వర్తించే అన్ని సమానమైన విద్య, ఉద్యోగం, రాజకీయం మరియు వ్యాపార అవకాశాలు కల్పించాలి. క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ను మైనారిటీ నుండి వేరు చేసి ప్రత్యేక భవనం ఏర్పాటు చేయాలి. అక్కడ క్రైస్తవులనే ఉద్యోగులుగా నియమించాలి. క్రైస్తవులకు ఇచ్చే నామినేటెడ్ పదవులలో క్రైస్తవులకే అవకాశం కల్పించాలి. మొదటి ప్రాధాన్యత పుట్టుకతో బిసిసి ఉన్నవారికి ఇవ్వాలి. క్రైస్తవ ఆస్తులు ( సి.యస్.ఐ.%డ% ఆర్.సి.యం. మొదలగు సంస్థల ఆస్తులు) అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలి (గ్రామీణ ప్రాంతాలలో ఉన్న మిషన్ ఆస్తులను ప్రభుత్వ పెద్దలు పట్టాలిచ్చి వాటిని అన్యాక్రాంతం గావించారు). క్రైస్తవులకు క్రిస్టియన్ భవన్ ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలి. క్రైస్తవులకు ప్రతి మండలానికి ఒకటి చొప్పున క్రిస్టియన్ స్టడీ సెంటర్ ను ఏర్పాటు చేయాలి (బ్యాంకు, సివిల్, గ్రూప్స్, కానిస్టేబుల్ కోచింగ్ మరియు కమ్యూనికేషన్ స్కిల్ డెవలప్మెంట్). క్రిస్టియన్ మైనారిటీ కమిషన్ ను ఏర్పాటు చేయాలి.మైనారిటీ క్రైస్తవులకు సమాధుల తోటలు కేటాయించాలి. క్రిస్టియన్ మైనారిటీ విద్యాసంస్థలకు పూర్వ వైభవం తీసుకురావాలి. క్రిష్టియన్స్(బి.సి(.సి) ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలకు 5 ఎకరముల ప్రభుత్వ భూమి కేటాయింపు చేసి భవనాలు నిర్మించుకొనుటకు సబ్సిడీ తో కూడిన రుణాలు మంజూరు చేయాలని కోరుతూ క్రిష్టియన్ మైనారిటీ లందరి తరపున కోరుచున్నాము

# నీలాపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

## మొక్కజొన్నలో సమగ్ర ఎరువుల యాజమాన్యం పాటించాలి కత్తెర పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**దువ్వూరు మండలం పల్లె వెలుగు జూలై 1** పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం నీలాపురం, దాసరిపల్లి గ్రామాలలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ జూన్ ఒకటో తారీకు నుంచి మొదలైందని ప్రస్తుతం సబ్సిడీ పైన 250 క్వింటాళ్లు జీలగ విత్తనాలు మరియు 200 క్వింటాళ్లు జనుము విత్తనాలు రైతులకు సరఫరా చేశామని, కేసీ కెనాల్ కు నీళ్లు వచ్చే అవకాశం ఉన్నందువలన వరి పంట వేసే రైతులకు ఈ విత్తనాలు అందించాము మరియు వరి వేసే రైతులకు రాబోయే రోజుల్లో 50% సబ్సిడీతో జింక్ సల్ఫేట్ అందిస్తామని మరియు సమస్యాత్మకమైన భూములు ఉన్న రైతులు పప్పు దినుసులు మరియు నూనె పంటలు సాగు చేసే రైతులకు సబ్సిడీ పైన జిప్సం అందిస్తామని కావాల్సిన రైతులు స్థానిక రైతు సేవా కేంద్రంలో సిబ్బందిని సంప్రదించాలని తెలియజేసినారు, ప్రస్తుతము మండలంలో మూడు వేల ఎకరాలు మొక్కజొన్న సాగు అయిందని పంట సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని కత్తెర పురుగు ఆశించే అవకాశం ఉందని ముందస్తు చర్యలో భాగంగా ఎకరాకు 8 లింగాకర్షణ బుట్టలు పెట్టుకొని పురుగు ఉధృతిని తెలుసుకొని మరియు కార్బో ఫ్యూరాన్ 3జి గులికలను మొక్కజొన్న యొక్క సుడిలో వేసుకోవాలని రైతులకు సూచించారు. త్వరలో ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే అన్నదాత సుఖీభవ పథకంలో ఎవరైనా ఇంకా ఈ కేవైసి వేయకుండా సాంకేతిక సమస్యలు ఉంటే రైతు సేవా కేంద్ర పరిధిలో ఉండే సిబ్బందికి తెలియజేయాలని రెండో విడతలో రైతుకు లబ్ధి చేకూరే విధంగా చేస్తామని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సేంద్రియ వ్యవసాయ సిబ్బంది మరియు గ్రామ వ్యవసాయ అసిస్టెంట్ సమీరా, నీలాపురం గ్రామ బీసీ నాయకులు మాజీ ఎంపీటీసీ గోరంట్ల నరసింహులు, ఎస్సీ నాయకులు సుందరరావు, మరియు ఇతరులు, గ్రామరైతులు పాల్గొన్నారు





# దువ్వూరు మండలం 95.57 శాతంతో పింఛన్ల పంపిణీలో జిల్లాలో 5వ స్థానం

## పింఛన్ల పంపిణీలో పాల్గొన్న - ఎంపీడీఓ రామకృష్ణయ్య



**దూవురు మండలం పల్లె వెలుగు జూలై 1** మండల వ్యాప్తంగా అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో మంగళవారం పింఛన్ల పంపిణీ ఒకటవ తేదీన ఉదయం 7 గంటల నుంచి లబ్ధిదారుల ఇంటి వద్ద సచివాలయ ఉద్యోగులు అందజేయడం జరిగింది అని ఎంపీడీవో రామకృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పింఛన్ల పంపిణీలో ఎంపీడీవో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 7129 పింఛన్లకు గాను 6826 పింఛన్లను మొదటి రోజునే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పింఛన్ల పంపిణీలో దువ్వూరు మండలం 95.57 శాతంతో జిల్లా లో 5వ స్థానంలో నిలవడం జరిగిందని కావున సచివాలయ ఉద్యోగులను అభినందించారు. మిగిలిన 303 మంది లబ్ధిదారులు అందుబాటులో లేకపోవడం వల్ల ఇవ్వలేకపోయామని వీరికి మరుసటి రోజు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# నేచర్ సంజీవిని ఆధ్వర్యంలో చల్లబసాయ పల్లెలో శానిటేషన్ డ్రైవ్





**దూవురు మండలం పల్లె వెలుగు జూలై 1** నేచర్ సంజీవిని ప్రోగ్రాం ఆధ్వర్యంలో మంగళవారం చల్లబసాయ పల్లె గ్రామంలో మెగా ఆర్థోమెడికల్ హెల్త్ క్యాంప్ మరియు శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ రమేష్ పాల్గొని గ్రామ ప్రజలకు మెడికల్ కౌన్సిలింగ్ మరియు చికిత్స సేవలను అందించారు. శానిటేషన్ డ్రైవ్ భాగంగా గ్రామంలోని ప్రతి వీధి లో ఎస్ హెచ్ జి మెంబర్స్ పంచాయతీ సర్పంచ్ మరియు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పంచాయతీ కార్యదర్శి మరియు వార్డు మెంబర్స్ పాల్గొని గ్రామమంతా క్లీన్ చేపించడం జరిగింది. గ్రామంలో నేచర్ సంజీవని ప్రోగ్రాం ద్వారా గ్రామస్తులకు ఫినాయిల్, యాసిడ్, లైజాల్, చీపుర్లు, డస్ట్ బిన్స్, చాటలు మొదలగు వాటిని ప్రాజెక్టు ద్వారా గ్రామస్తులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ బంగారు బాబు, డాక్టర్ రమేష్,చెన్నై గౌస్,దీప్తి, భాష, నేచర్ ప్రాజెక్టు సిబ్బంది, ఫైనాన్స్ ఆఫీసర్ జివిస్వి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి సంధ్య, సర్పంచ్,టిడిపి నాయకులు చాపాటి రామ్మోహన్ రెడ్డి,చాపాటి ఓబుల్ రెడ్డి,జయరామిరెడ్డి,వార్డు మెంబర్లు,ఇతర ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డాక్టర్స్ డే సందర్భంగా జిఎన్ఆర్ హాస్పిటల్ అధినేత నాగేశ్వరయ్య ఆధ్వర్యంలో పేషెంట్లకు పండ్లు బ్రెడ్లు పంపిణీ









**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లాలోని గాయత్రీ ఎస్టేట్లో జిఎన్ఆర్ హాస్పిటల్ డాక్టర్స్ డే సందర్భంగా హాస్పిటల్స్ సిబ్బంది డాక్టర్ నాగేశ్వరయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా హాస్పిటల్స్ సిబ్బంది కేక్ కట్ చేసి నాగేశ్వరయ్యకు తినిపించారు, అనంతరం అతని సతీమణి లక్ష్మీదేవి, డాక్టర్ మహేష్, డాక్టర్ కళా సౌందర్య, డాక్టర్ రాజేంద్రప్రసాద్ ,డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ నిహారిక, మరియు డ్యూటీ డాక్టర్లు హాస్పిటల్ సిబ్బంది అందరూ కలిసి పేషెంట్లకు ఫ్రూట్లు, బ్రెడ్ పంపిణీ చేశారు . అనంతరం డాక్టర్ నాగేశ్వరయ్య మీడియాతో మాట్లాడుతూ ప్రతి డాక్టరు కూడా అందరూ ఆరోగ్యంగా ఉంటూ ప్రజలతో అందరూ కలిసిమెలిసి ఉండాలని పేషెంట్ ని ఒక రోగిలా కాకుండా మానవత్వంతో అతను ఆరోగ్యం బాగుపడేలా చూడాలని కోరారు అలాగే డాక్టర్ నాగేశ్వరయ్యకు హాస్పిటల్ సిబ్బంది అందరూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు, కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజ్మెంట్ కుమారు మాట్లాడుతూ జి ఎన్ ఆర్ హాస్పిటల్ నాగేశ్వరయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మరియు కర్నూల్ లో ఉన్న ప్రతి డాక్టర్లు అందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది మరియు డాక్టర్లు పాల్గొన్నారు




# వ్యక్తి అరెస్టు మద్యం బాటిళ్ళు స్వాధీనం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 1:** బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ని పరమటూరు గ్రామానికి చెందిన మీనిగ జలపతి అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై జగన్మోహన్ మంగళవారం రాత్రి తెలిపారు. జలపతి లిక్కర్ బాటిల్ అమ్ముతుండగా అతని అరెస్టు చేసి అతని వద్ద ఉన్న 15 ఓసియన్ బ్లూ ప్రీమియం విస్కీ 180 ఎంఎల్ వాటర్ బాటిల్ లను స్వాధీన పరచుకోవడం అయినదని ఎస్ఐ తెలిపారు.

# ప్రధానోపాధ్యాయులు చిరిపిరెడ్డి వీరారెడ్డి పదవి విరమణ కార్యక్రమం



**దువ్వూరు పల్లె వెలుగు జులై 1** మండల పరిధిలోని ఏకోపల్లె గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న చిరిపిరెడ్డి వీరారెడ్డి పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వివి స్వామి కళ్యాణ మండపం నందు సన్మాన సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని మండల విద్యాశాఖ అధికారులు పద్మలత, భాస్కర్,చాపాడు ఎంఈఓ రవిశంకర్, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డిలు కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పదవి విరమణ చేస్తున్న వీరారెడ్డి విద్యావ్యవస్థలో వృత్తినే దైవంగా భావించి నిబద్ధత అంకితభావంతో 41 సంవత్సరాలుగా పని చేసి పదవీ విరమణ పొందారు. మండలంలోని పలు గ్రామాలలో స్కూల్లలో విద్యార్థులకు విద్యా బోధన చేసి ఉన్నత స్థాయికి చేర్పించారని పలువురు మేధావులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో వివి స్వామి, దువ్వూరు సర్పంచ్ దండు చెనరాయుడు,పంగా సుబ్బరాయుడు, మండలంలోని ఉపాధ్యాయులు, బంధుమిత్రులు,పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం తూకంలో తేడాలు..!

**మహానంది,పల్లె వెలుగు** మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని మంగళవారం ఓ రేషన్ దుకాణంలో ఓ కార్డుదారుడికి 35 కేజీల బియ్యం రావాల్సి ఉండగా 32 కేజీలు మాత్రమే వచ్చాయని తూకంలో తేడాలు వచ్చినట్లు తెలిపారు. తూకం తక్కువ రావడానికి ప్లాస్టిక్ బకెట్లు, ప్లాస్టిక్ డబ్బాలు వాడుతున్నారని తెలిపారు. తూకంలో తేడా వచ్చిందని డీలర్ ను అడుగుతే, మాకు పై అధికారులు అలా చేసుకోమన్నారని పేర్కొన్నట్లు తెలిపారు. దీంతో స్థానిక విఆర్ఓకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.రేషన్ బియ్యం తూకంలో తక్కువ వస్తున్నప్పటికీ ప్రశ్నించిన వారికి అంతే



వస్తాయని డీలర్లు చెబుతున్నారన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో రేషన్ డీలర్లు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.

**రేషన్ డీలర్ పై తహశీల్దార్ ఆగ్రహం..**

మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలు జరుగుతున్నాయని ఫిర్యాదు మేరకు తహశీల్దార్ రమాదేవి సంబంధిత డీలర్ పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. మంగళవారం పేదలకు అందాల్సిన రేషన్ బియ్యంలో అక్రమాలు చోటు చేసుకుంటున్నయని, చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ కు ఫిర్యాదులు అందడంతో విచారణ చేపట్టినట్లు తెలుస్తుంది. మరోసారి ఇలాంటి అక్రమాలకు పాల్పడితే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని,డీలర్ షిప్ కూడా రద్దు చేస్తామని హెచ్చరించినట్లు తెలిసింది.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై పీరయ్య

**శిరివెళ్ళ:- పల్లె వెలుగు** పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో చోరీలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పీరయ్య తెలిపారు శిరివెళ్ళలోని షాపు యజమానులకు , ప్రజలకు ఆయన చోరీలపై ప్రజలకు అవగాహన కల్పించారు.బి ఈ సందర్భంగా ఎస్ఐ పీరయ్య మీడియాతో మాట్లాడుతూ.గ్రామాల్లో కొత్త వ్యక్తులు , అనుమానితులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు షాపుల వద్ద యజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ పీరయ్య తెలిపారు



# ఎస్సీ కాలనీ ప్రజలకు నీటి సమస్యను పరిష్కరించిన : గ్రామ సర్పంచ్ పెద్ది రమణయ్య: (రాయల్)

**శిరివెళ్ళ : పల్లె వెలుగు**-మండల పరిధిలో మహాదేవపురం గ్రామంలో ఎస్సీ కాలనీ నందు నీటి సమస్యను పరిష్కరించడం జరిగింది అని గ్రామ సర్పంచ్ పెద్ది రమణయ్య అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎస్సీ కాలనీలో నీటి సమస్య ఏర్పడింది అని ఎస్సీ కాలనీ ప్రజలు తమకు తెలియ జేయడంతో వెంటనే స్పందించి బోర్ల మరమ్మతులు చేయించ డం జరిగిందన్నారు. బోర్ల లో ఉన్న మోటార్ పైకి తీసి తనిఖీ చేసి మరమ్మతులకు గురి కావడంతో పాత మోటర్ ను తొలగించి నూతన మెటార్ ను బిగించి నూతన పైపులను వేయడం జరిగిందని అన్నారు. ఎస్సీ కాలనీ ప్రజలకు నీటిని అందించి నీటి సమస్యను పరిష్కరించడం జరిగింది అని గ్రామ సర్పంచ్ పెద్దిరమణయ్య అన్నారు. నీటి సమస్యను తొలగించినందుకు ఎస్సీ కాలనీ ప్రజల గ్రామ సర్పంచ్ పెద్ది రమణయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# గెస్ట్ లెక్చరర్స్ పోస్ట్ కు దరఖాస్తుల ఆహ్వానం



జి టి ఆర్ ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఇంద్రావతి:

**శిరివెళ్ళ :** పల్లె వెలుగు-మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలోని గంగుల తిమ్మారెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోటనీ మరియు పొలిటికల్ సైన్స్ పోస్టులకు గెస్ట్ లెక్చరర్ గా నిధులు నిర్వహించేందుకు5 దరఖాస్తులను ఆహ్వానిస్తు న్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఇంద్రావతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ పీజీ బోటనీ మరియు పొలిటికల్ సైన్స్ నందు 55% మార్కులు కలిగి న అభ్యర్థు లందరూ దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. అలాగే నెట్, సెట్, పీహెచ్డీ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. దరఖాస్తులు జూలై నెల 8వ తేదీన డెమో ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలిపారు. ఇంటర్వ్యూ హాజరు అయ్యే వారు వారి యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకొని రావాల ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఇంద్రావతి తెలిపారు.

# పాశమైలారం పేలుడు: 35కి చేరిన మృతుల సంఖ్య.. కొనసాగుతున్న సహాయక చర్యలు

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో చోటుచేసుకున్న ఘోర అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. సిగాచి రసాయన పరిశ్రమలో సోమవారం జరిగిన పేలుడు ఘటనలో మరణించిన వారి సంఖ్య 35కు పెరిగింది. భవన శిథిలాల కింద మరికొందరు చిక్కుకుని ఉండవచ్చని అధికారులు అనుమానిస్తుండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. రియాక్టర్ పేలుడు తీవ్రత ఎంత భారీగా ఉందంటే, ప్రమాద సమయంలో పనిచేస్తున్న కార్మికులు దాదాపు 100 మీటర్ల దూరం వరకు ఎగిరిపడ్డారు. ఉత్పత్తి విభాగం ఉన్న భవనం పూర్తిగా నేలమట్టం కాగా, సమీపంలోని మరో భవనంలో పగుళ్లు ఏర్పడ్డాయి. సహాయక బృందాలు వెలికితీసిన మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రులకు తరలించారు. ప్రమాదం జరిగినప్పుడు పరిశ్రమలో మొత్తం 108 మంది కార్మికులు విధుల్లో ఉన్నట్టు ప్రాథమిక సమాచారం. మరోవైపు, తమ వారి క్షేమ సమాచారం తెలుసుకునేందుకు తరలివచ్చిన కుటుంబ సభ్యులు, బంధువుల ఆర్తనాదాలతో ప్రమాద స్థలం వద్ద హృదయ విదారక దృశ్యాలు నెలకొన్నాయి.

# ఉచిత సహాయ పరికరాల నమోదుకు విశేష స్పందన ఎంపీడీవో నూర్జహాన్ బేగం





### 345 మంది వికలాంగులువయోవృద్ధులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు: ఎంపీడీవో నూర్జహాన్ బేగం

**ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 1 పల్లె వెలుగు** నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి సహకారంతో ఎ డి ఐ పి పథకం ద్వారా అలింకో వారు వికలాంగులకు, వయో వృద్దుల కోసం మంగళవారం ఆళ్లగడ్డ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణం లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించిన ఉచిత సహాయ పరికరాల నమోదు శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరనికి ముఖ్య అతిధులుగా మండల ప్రత్యేక అధికారి, నంద్యాల హౌసింగ్ పిడి హరి గోపాల్, వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పాతిమా హాజరై మాట్లాడుతూ అన్ని రకముల వికలాంగులు, వయో వృద్దులు మీకు అవసరమైన పరికరాలకోసం నమోదు చేసుకోవాలన్నారు. రెండు నెలల తరువాత అలీంకో వారు ఎవరికి అవసరమైన సహాయ పరికరాలు నమోదు చేసుకున్న వారికందరికి అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం ఆళ్లగడ్డ ఎంపిడిఓ నూర్జహాన్ మాట్లాడుతూ బ్యాటరీ ఆదారిత మోటార్ ట్రై సైకిల్, చేతితో నడిపే ట్రై సైకిల్, విల్ చైర్స్, వాకింగ్ స్టిక్స్, కృత్రిమ అవయవాలు తదితర సహాయ పరికరాసలు వికలాంగులకు, వయో వృద్ధులకు ఉచితంగా అందజేయబడతాయి అన్నారు. అందుకోసం అవసరమైన సర్టిఫికెట్ లతో ఏర్పాటు చేసిన కౌంటర్ లలో నమోదు చేసుకోవాలన్నారు. ఇయర్ హెడ్స్ కు మాత్రం పరీక్షమిషన్ అందుబాటులో లేకపోవడం వలన వాటికి నమోదు చేయలేక పోతున్నామని, నంద్యాలలో టెస్ట్ చేయించుకొని నమోదు చేసుకోవాలన్నారు. అందరు జాగ్రత్తగా నమోదు చేసుకొని వెళ్లాలని 345 మంది వికలాంగులు వయోవృద్ధులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ హౌసింగ్ డి ఈ విజయ బాబు, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కర్ణాటి గంగాదర్ శెట్టి, ఎంపీ కార్యాలయం నుండి ఎఫ్ సి ఐ మెంబర్ విశ్వనాదరెడ్డి, టిడిపి నాయకులు పుల్లయ్య చౌదరి, దినేష్, సూరి, ఎంపిడిఓ సిబ్బంది, అధిక సంఖ్యలో వివిధ రకాల వికలాంగులు, వయో వృద్దులు పాల్గొన్నారు.

# విద్యార్థి అదృశ్యం కేసు నమోదు చేసిన గడివేముల ఎస్సై సిసి.నాగార్జున రెడ్డి.



**గడివేముల పల్లెవెలుగు దినపత్రిక** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండల పరిధిలోగల పెసరవాయి గ్రామము చెందిన పిర్యాది కందికయపల్లె శ్రీ లేఖ ను పిన్నాపురం గ్రామము ఇచ్చి వివాహ చెయ్యగా పిర్యాది తండ్రి అయిన శివ శంకర్ కు ఇద్దరు భార్యలు అని పిర్యాది తల్లి మొదటి భార్య అని వారికి ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు సంతానం అని, రెండవ భార్య కు ఇద్దరు కుమారులు అని, పిర్యాది తండ్రి, పిర్యాది చిన్నమ్మ సుమారు 10 సం. ల క్రితం చనిపోయారని అప్పటి నుండి ఇద్దరు కుమారులను పిర్యాది తల్లి కుమారి పెసరవాయి గ్రామము లో పెట్టుకొని చదివిస్తుంది అని, రెండవ కుమారుడు అయిన చిందుకూరు జశ్వంత్, 16 సం. లు గడివేముల ఆదర్శ పాఠశాల నందు 10 వ తరగతి చదువుతున్నాడని నిన్నటి దినం ఆదర్శ పాఠశాలకు విద్యార్థి బస్ లో వెళ్లి తిరిగి సాయంత్రం పెసరవాయి గ్రామము నకు అదే బస్ లో వచ్చి అక్కడ దిగకుండా నంద్యాల కు వెళ్ళినడినీ సదరు బస్ డ్రైవర్ ఎక్కడికి అని అడిగితే మా అక్క దగ్గరకు అని చెప్పి నడని కానీ జస్వంత్ అక్క దగ్గరకు వెళ్ళలేదని మొన్నటి దినం 29.06.2025 వ తేదీన జస్వంత్ సిగరెట్లు తాగుతుంటే పిర్యాది అన్న, అమ్మ మందలించి నందున ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయి నడని జస్వంత్ యెక్క ఆచూకీ కనిపెట్టవలిసిందిగా అక్క ఆయిన ఫిర్యాది కందికాయపల్లె శ్రీ లేఖ ఈ రోజు స్థానిక గడివేలు పోలీస్ స్టేషన్కు వచ్చి ఇచ్చిన పిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇవ్వడంలో ఎస్ ఐ సి సి నాగార్జున రెడ్డితెలిపారు.

# శ్మశానం కబ్జా దారికొచ్చింది



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 1** ఎమ్మిగనూరు పట్టణంలోని హిందూ శ్మశాన వాటికలో రోడ్డు నిర్మించాలని గతంలో మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసింది. ఇందుకు వైసీపీ, తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఇందుకు తొమ్మిది లక్షలు చేతులు మారాయని ఆరోపణ వచ్చింది. మున్సిపల్ తీర్మానం ఆమోదించేరోజు రెండు పార్టీలు మౌనంగా ఉండి విషయం బయటకు వచ్చిన తర్వాత తొమ్మిది లక్షల లావాదేవీలు బయటకు వచ్చాయి. ఇదంతా మున్సిపల్ కమిషనర్ కు తెలియకుండా జరగదు. నిన్న జరిగిన కౌన్సిల్ సమావేశంలో శ్మశానంలో రోడ్డు తీర్మానాన్ని రద్దు చేసినా... జరిగిన అక్రమం పై కమీషనర్ ను నిలదీయాల్సింది పోయి ఇరు పార్టీలు ఉద్దేశపూర్వకంగా బీజేపీ ఖండువా పై ప్రయోజనం లేని చర్చ చేసి ప్రచారం చేసుకొన్నారు. హిందూ శ్మశానంలో ఇంకా కొన్ని గుడిసెలు ఆక్రమణలు వున్నాయి. ఈ గుడిసివాసులకు రిజిస్ట్రేషన్ వేరే సర్వే నెంబర్ లో చేసి స్థలం శ్మశానం లో చూపించి దొంగ రియల్టర్ మోసం చేశాడు. ఇటువంటి దుర్మార్గుల పై కమిషనర్ పోలీస్ కేసులు నమోదు చేయాలి.. కాని...కమీషనర్ ఆక్రమణల పై ఎటువంటి చర్యలు తీసుకోడని ఆక్రమణ దారులకు తెలుసు...తనపై ఉన్న తాధికారులు ఎటువంటి చర్యలు తీసుకోరని కమీషనర్ కు తెలుసు. కోనేరు నాగేంద్ర ప్రసాద్

# ఆర్థిక సంక్షేమ పథకాలపై సమగ్ర శిబిరం




**భూపాలపల్లి జూలై 01 పల్లె వెలుగు ప్రతినిధి:** మంగళవారం నుండి సెప్టెంబర్ నెలాఖరు వరకు జరుగనున్న జనసురక్షా ప్రచార కార్యక్రమం భారత ప్రభుత్వం సూచనల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కాటారం మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో ఆర్థిక సంక్షేమ పథకాలపై సమగ్ర శిబిరం నిర్వహించబడినట్లు ఎల్డిఎం తిరుపతి తెలిపారు. మంగళవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా %-% కాటారం శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగహన కార్యక్రమంలో ఎల్డిఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రధానంగా ప్రధానమంత్రి జనధన్ యోజన,ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన,ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన,అటల్ పెన్షన్ యోజన,అలాగే కేవైసి పునరిద్దరణ నూతన నమోదులు మరియు పునర్నవీకరణలను చేపట్టినట్లు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి లబ్దిదారుడికి ఈ ప్రధాన ఆర్థిక సామాజిక భద్రతా పథకాల పరిధిని 100% పూర్తి చేయడమే ప్రధాన లక్ష్యంగా కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్,అంకుషాపూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యుధా విధంగా కొనసాగిన మండల అధ్యక్షులు ఎన్నికలు

### ప్రజలు గుర్తిస్తారు ఎవరూ పని చేసిన వాళ్ళు ఎవరు పని చేయని వాళ్ళు

### నందవరం మండలం అధ్యక్షులుగా కాసిం వలి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 1** ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని నందవరం మండలం అధ్యక్షులుగా మాచాపురం కాసిం వలి గోనెగండ్ల మండలం అధ్యక్షులుగా తిరుపతయ్య నాయుడు ఎమ్మిగనూరు మండలం అధ్యక్షులుగా కేటీ వెంకటేశ్వర్లు ఎమ్మిగనూరు పట్టణం అధ్యక్షులుగా మాచాని మహేష్ ఎన్నికయ్యారు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజలు మండల అధ్యక్షులు ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గ్రామ క్లస్టర్లు తదితరులు పాల్గొన్నారు



# చిట్యాల ఎస్సై పై ఎస్పీకి ఫిర్యా దు చేసిన రైతులు

**భూపాలపల్లి జూలై 01 పల్లె వెలుగు ప్రతినిధి:** సమస్యలను పరిష్కరించాలని చిట్యాల పోలీస్ స్టేషన్ కు వెళ్ళితే ఎస్సై తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చిట్యాల మండలానికి చెందిన రైతులు మంగళవారం జయశంకర్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. చిట్యాల మండలం చింతకుంట రామయ్య పల్లి కి చెందిన అబ్బెంగుల రాజయ్య ,కైలాపూర్ కు చెందిన బూదారపు మార్కండేయ ,చల్లగరిగే కు చెందిన ఇంచర్ల లక్ష్మీ అనే ముగ్గురు రైతులు చిట్యాల ఎస్సై శ్రావణ్ కుమార్ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తూ మంగళవారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే కు ఫిర్యాదు చేశారు..అనంతరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించిన ఇంచర్ల లక్ష్మి మార్కండేయ అనే రైతులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా భూమిని వేరే వాళ్ళు దున్నుకుంటున్నారు అని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే పట్టించుకోకుండా ఎస్సై తమని నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు%ౌ%ఇప్పటికైనా ఉన్నతాధికారులు పట్టించుకోని తమ సమస్యలను పరిష్కరించాలని రైతులు జిల్లా ఎస్పీని కోరారు.

# బాధితులకు అండగా ప్రజా ప్రభుత్వం...

## మృతులకు రూ. కోటి నష్ట పరిహారం కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి ఇప్పిస్తాం అని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు..

## నీలం మధు ముదిరాజ్..

### ఘటనా స్థలం సిగాచీ పరిశ్రమను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు..

### ధ్రువ ఆసుపత్రిలో క్షతగాత్రులకు పరామర్శ..

### చనిపోయిన వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన సీఎం మంత్రులు..




**మెదక్ జులై 01 పల్లె వెలుగు ప్రతినిధి:** సిగాచీ పరిశ్రమలో బాధితులైన ప్రతి కుటుంబానికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు దామోదర రాజా నరసింహ, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు లతో కలసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారాన్ని కంపెనీ యాజమాన్యం ద్వారా అందించడంతో పాటు క్షతగాత్రులకు 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యుల పిల్లలకు ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యను అందిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించారు. ఇందిరమ్మ పాలనను తలపిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ కష్టాలలో తోడు నిలుస్తూ ప్రతి ఒక్కరిని ఆదుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసి చైర్మన్, డీసీసీ అధ్యక్షులు నిర్మలా జగ్గారెడ్డి, చైర్మన్ ఎంఎ ఫహీం, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మెదక్ ఇంచార్జ ముజాహిద్, వైస్ ప్రెసిడెంట్ గాలి అనిల్ కుమార్, పటాన్చెరు ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారులు ,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..



### జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలి:జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి జులై 01 పల్లె వెలుగు ప్రతినిధి:** ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలలల్లో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పనకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ చాంబర్ లో ఇంటర్మీడియట్ కళాశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థుల సౌకర్యార్థం కనీస మౌలిక సదుపాయాలు కల్పనపై విద్యా, టిజిడబ్ల్యూఐడిసి ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ కళాశాలల్లో కనీస సౌకర్యాలు కల్పనకు జిల్లాలోని 5 జూనియర్ కళాశాలలకు 41.07 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. ఇట్టి నిధులతో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రతిపాదనలు అందచేయాలని ప్రిన్సిపాల్స్ ను ఆదేశించారు. ఈ నిధులతో సివిల్ మరమ్మతులు, ఎలక్ట్రికల్, మంచినీరు, పారిశుధ్య కార్యక్రమాలు వంటి సదుపాయాలపై ఫోకస్ చేయాలని, ఇట్టి పనులను ప్రాధాన్యతా ప్రాతిపదికన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకన్న, డీఈఓ రాజేందర్, టీజడబ్ల్యూఐడిసి డిఈ రామకృష్ణ, ఏఈ మహేందర్,జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.



### రోడ్డుకు ఆక్రమంగ నిర్మించిన ఇంటి గోడను తొలగించాలి ఎంపీడీవో బంగారమ్మ కి గ్రామస్తులు వినతి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 1** ఎమ్మిగనూరు ఎమ్మిగనూరు మండల లోని ఎనుగబాల గ్రామములో %ాజ% కాలని నందు %ూ%. రాజు %ా/ా. ూ%. రోగిన్న, %ూ%. నవీన్ %ా/శీ. ూ%. రోగిన్న రోడ్డును ఆక్రమించి ఇంటి నిర్మాణాన్ని తొలగించాలని యం.పి.డి.ఓ. బంగారమ్మ కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు. %ా. జ%. కాలనీ %వీ. దీ%. చర్చి రోడ్డు దాదాపుగా 18 అడుగులు వెడల్పు వేసినారు. ఇందుల 4 అడుగుల వెడల్పు మరియు 40 అడుగుల పొడవుతో రోడ్డును ఆక్రమించి ఇంటిని నిర్మాణం జరిగింది మరియు రోడ్డు పైన 3 అడుగుల ర్యాంపు కూడ నిర్మించాడు. ఈ నిర్మాణాల వల్ల గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరియు రైతులు ఎడ్ల బండ్లు మరియు ట్రాక్టర్లు, వాహనాలు పోవుటకు రోడ్డు చాలా ఇరుకుగా ఉంది గత పాలకుల ప్రమేయం వలన ఈ అక్రమ కట్టడం జరిగింది ఈ అక్రమ కట్టడం వలన కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున మా మీద దయవుంచి ఈ అక్రమ కట్టడం నిర్మించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని అక్రమ కట్టడాని తొలగించి రోడ్డు విశాలం వేసి మా కాలనీ వాసులకు న్యాయము చేయవలసినదిగా కోరుచున్నాము.

# ట్రంప్‌కు ఎలాన్ మస్క్ భారీ షాక్.. ఆ బిల్లు పాసైతే కొత్త పార్టీ పెడతానని హెచ్చరిక!

అమెరికా రాజకీయాల్లో తీవ్ర కలకలం రేగింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న భారీ పన్ను, వలసల బిల్లుపై టెక్ బిలియనీర్ ఎలాన్ మస్క్ బహిరంగంగా యుద్ధం ప్రకటించారు. ఈ బిల్లు దేశానికి వినాశకరమని, దీనికి మద్దతిచ్చే చట్టసభ సభ్యులను వచ్చే ఎన్నికల్లో ఓడించి తీరుతానని ఆయన శపథం చేశారు. అంతటితో ఆగకుండా సెనేట్‌లో ఈ బిల్లు ఆమోదం పొందితే తాను కొత్త రాజకీయ పార్టీని స్థాపిస్తానని మస్క్ హెచ్చరించారు.

## మృతురాలు కుటుంబానికి నేతల పరామర్శ



**భూపాలపల్లి జూలై 01 పల్లె వెలుగు ప్రతినిధి:** భూపాలపల్లి మండలం వజినపల్లి గ్రామానికి చెందిన మామిండ్ల లక్ష్మి(75) ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని తెలంగాణ గౌడ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీపతి గోపి గౌడ్ లు పరామర్శించారు. తెలంగాణ గౌడ సంఘం జిల్లా కార్యదర్శి మామిండ్ల శ్రీనివాస్ గౌడ్ తల్లి లక్ష్మి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తడుక సుధాకర్ గౌడ్, సంఘం జిల్లా నాయకులు పెరుమాండ్ల తిరుపతి గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్,సొసైటి అధ్యక్షుడు మేరుగు సారయ్య,మాజీ అధ్యక్షుడు తాళ్లపెల్లి శంకర్ గౌడ్, తాళ్లపెల్లి శ్రీధర్ గౌడ్, కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేసిన బిజెపి

**వచ్చే ఎన్నికల్లో బిజెపిని బీసీలే రాజకీయంగా భూస్థాపిత చేస్తరు**

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఇన్చార్జి విజయ గిరి సమ్మయ్య వెల్లడి**



**భూపాలపల్లి జూలై 01 పల్లె వెలుగు ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం లో రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవి బీసీలకు ఇస్తామని అధిష్ఠానం ఊరించి, ఊరించి, చివరికి బీజేపీ బీసీలను మోసం చేసిందని, 60 శాతం జనాభా ఉన్న బీసీలను కాదని ఒక శాతం ఉన్న అగ్రకుల సామాజిక వర్గానికి చెందిన రామచంద్ర రావు ను పార్టీ అధ్యక్షులుగా బిజెపి కట్టబెట్టి బీసీలను దగా చేసిందని జాతీయ బీసీ సంఘం జిల్లా ఇన్చార్జ్ విజయ గిరి సమ్మయ్య తీవ్రంగా విమర్శించారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు బీసీల జపం చేస్తుంటే.. బిజెపి మాత్రం అగ్రకులాల జపం చేస్తుందన్నారు. 6 శాతం ఉన్న బీసీలను కాదని, ఒక శాతం ఉన్న బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన రామచందర్ రావుకు రాష్ట్ర పగ్గాలు అప్పగిస్తే బిజెపి వచ్చే ఎన్నికలలో ఘోర పరాజయం చవి చూడక తప్పదని ఆయన హెచ్చరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీసీని సీఎం చేస్తానన్న బిజెపి, చివరికి ఫ్లోర్ లీడర్ గా కూడా అగ్రకులానికి చెందిన మహేశ్వర్ రెడ్డి కి కట్టబెట్టి బిజెపి మాటలకు చేతలకు ఎక్కడ పొంతన లేదని రుజువు చేసుకుందన్నారు. పార్టీ అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వని పార్టీ, రేపు భవిష్యత్తులో బీసీ బిడ్డ నీ సీఎం చేస్తానంటే బిజెపి పార్టీని బీసీలు ఎలా నమ్ముతారని , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలపకుండా గత మూడు నెలలుగా తొక్కి పెడుతుందని, ఇప్పుడు బీసీలకు రాష్ట్ర పగ్గాలు ఇవ్వకుండా బిజెపి పచ్చి బీసీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని ఆయన మండిపడ్డారు. బిజెపి అంటే ఇప్పుడు తెలంగాణలో బ్రాహ్మణ జనతా పార్టీగా రామచందర్ రావు నియామకంతో మారిపోయిందని, బిజెపిలో అగ్రకులాలకు ఉన్న విలువ బీసీలకు లేదని ఈ నియామకంతో తేలిపోయిందన్నారు. బిజెపి పార్టీలో అగ్ర కుల హిందువులకు ఒక న్యాయం, బీసీ హిందువులకు ఇంకొక న్యాయ%%% చేస్తు న్నారని, బీసీ హిందువులపై బిజెపి పార్టీలో వివక్షత చూపిస్తుంద నడానికి బీసీ హిందువుకు పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వక పోవడమే నిదర్శనమన్నారు. బిజెపిలో ఎంతోమంది బీసీలు పార్టీ అధ్యక్ష పదవికి అర్హులు ఉన్నప్పటికీ, వారికి బీసీ కులమే శాపంగా మారిందన్నారు. బీసీలను మోసం చేసిన బిజెపిని, ఈరోజు నుండి బీసీల ద్రోహుల పార్టీగా ప్రకటిస్తున్నామని ఆ పార్టీలో ఉన్న బీసీ నేతలు ఏమాత్రం ఆత్మగౌరవం ఉన్న వెంటనే బిజెపికి రాజీనామా చేసి బయటికి రావాలని ఆయన సూచించారు. బీసీలను అవమానించిన బిజెపికి బీసీల బలమేంటో త్వరలోనే రుచి చూపించి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## ఉప రాష్ట్రపతి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొమ్మగోని శ్రీనివాస్ గౌడ్



**తెలంగాణ, కల్వకుర్తి: (పల్లె వెలుగు దినపత్రిక):** భారత దేశ ఉప రాష్ట్రపతి గా పని చేసిన వెంకయ్య నాయుడుకు కల్వకుర్తి ప్రాంతానికి చెందిన కొమ్మగోని శ్రీనివాస్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ లోని వారి నివాసంలో మంగళవారం కలిసి 77 వ జన్మదిన వేడుకలు జరిపారు. ముందుగా వారికి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి, తెలుగు జాతికి గర్వకారణం అయినా ఆయన భారత రాష్ట్ర బీజేపీ అధ్యక్షులుగా, కేంద్ర మంత్రిగా పని చేసి, భారత దేశ ఉప రాష్ట్రపతి గా పని చేసిన ఘనత ఆయన సొంతం అని చెప్పవచ్చు. అటువంటి వ్యక్తి మన దేశ ఉప రాష్ట్రపతి గా పని చేయడం చాలా ఆనందంగా ఉంది అని శ్రీనివాస్ గౌడ్ అన్నారు..

## ఏసీబీ వలలో రైతుల పాలిట రాబందు తాసిల్దార్...



కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల రెవెన్యూ అధికారి (%వీ=ా%) కాసేపటి క్రితం ఏసీబీకి చిక్కారు ... గత కొన్ని నెలలుగా వరుస కథనాలు ఎమ్మార్వో కార్యాలయం పైన వస్తున్న నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించిన రెవెన్యూ జిల్లా యంత్రాంగం... ఈరోజు అంతారం గ్రామానికి చెందిన రైతు పొలం తన పొలం మార్పు చేయడం కోసం ఒక లక్ష 50 వేలకు డబ్బులకు మాట్లాడుకుని ఈరోజు పదివేల రూపాయలు తీసుకుంటూ అడ్డంగా బుక్కైన ఎమ్మార్వో... ఒక్కో పనికి ఒక్కో ధర నిర్ణయించి గత కొద్ది కాలంగా తలకొండపల్లి మండల పేద రైతులను పీడిస్తూ డబ్బులు వసూలు చేసిన %వీ=ా% తిమింగలం...

**బడా బాబులకు ఒక లెక్క.. పేదలకు మరో లెక్క..** డబ్బులు ఇస్తేనే ఫైల్ ముందరికి కదిలే వ్యవస్థ తయారు చేసి ఎమ్మార్వో కార్యాలయం అంటేనే రైతులు బెంబేలెత్తే పరిస్థితికి తలకొండపల్లి తాసిల్దార్ కార్యాలయం తీసుకువచ్చిన వైనం...

**రెవెన్యూ వ్యవస్థనే నాశనం చేసిన బూకాసురుడు ఎమ్మార్వో..** ఈరోజు %వీ=ా% ఏసీబీకి పట్టు పడడం రైతులు అందరూ హర్షం వ్యక్తం చేయడంతో పాటు ఎమ్మార్వో ఏసీబీకి పట్టు పడడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు....

# ఓపెన్ జిమ్స్ లను ప్రారంభించిన కశిరెడ్డి నారాయణరెడ్డి గారు

## 26 లక్షల రూపాయల తో నూతన జిమ్స్ ఏర్పాటు





**ఆమనగల్ పల్లె వెలుగు దినపత్రిక** ఈరోజు ఆమనగల్లు పట్టణంలో 15వ.ఆర్థిక సంఘం నిధుల నుంచి మంజూరైన 26 లక్షల రూపాయల తో ఆమనగల్లు మున్సిపాలిటీ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్స్ లను కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరై రెండు ఓపెన్ జిమ్స్ లను మున్సిపాలిటీ కమిషనర్ లతో కలిసి ప్రారంభించారు. మరియు ఆమనగల్లు పట్టణంలో రోడ్డు వెడల్పు పనులను ఎమ్మెల్యే గారు పరిశీలించారు పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు, అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెడిసిన్ చదువుకు సిద్ధమవుతున్న ఆడబిడ్డ చదువుకి సహకరించిన- ఉప్పల వెంకటేష్ అన్న



కల్వకుర్తి నియోజకవర్గం కల్వకుర్తి మున్సిపాలిటీ చెందిన నందిని %=/6% చంద్రమౌళి గారు ఎంబిబిఎస్ నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ కి ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న దృష్టికి తీసుకెళ్లగా లాంగ్ టర్మ్ కోచింగ్ కోసం నందిని చదువుకు ఉప్పల వెంకటేష్ అన్న గారు 20,000/- వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉప్పల అఖిల్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొమ్ము శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## భారత్ ముక్తి మోర్చా ఆధ్వర్యంలో భారత్ బంద్ లో ప్రసంగిస్తున్న ఎంపి పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్.



**నాగర్ కర్నూల్ (పల్లె వెలుగు దినపత్రిక):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో "భారత్ ముక్తి మోర్చా" ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా జరుగుతున్న భారత్ బంద్ లో భాగంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో భారత్ ముక్తి మోర్చా, మరియు వివిధ ప్రజా సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిఎంపి పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో జరుగుతున్న ఈవిఎం విధానాన్ని రద్దు చేసి బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని మరియు వివిధ డిమాండ్లతో భారత్ ముక్తి మోర్చా జాతీయ అధ్యక్షుడు మామన్ మేశ్రాం గారి ఆదేశంతో బంద్ చేపట్టడం జరుగుతుందన్నారు.దేశంలో 3.5 శాతం ఉన్న బ్రాహ్మణులు ఈవీఎంల ద్వారా అధికారాన్ని అనుభవిస్తూ మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తూ 90 శాతం పైన ఉన్న బహుజన రాజ్యాన్ని బ్రాహ్మణ రాజ్యంగా మార్చుతూ ఆర్ ఎస్ ఎస్ డైరెక్షన్ లో బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందని ఇట్టి విధానానికి వ్యతిరేకంగా,దేశంలో జనగణనతో పాటు ఓబిసి కుల గణన చేయాలని డిమాండ్ చేస్తూ,పార్లమెంటులో కేంద్రమంత్రి అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ మరియు ముస్లింల వక్ఫ్‌బోర్డ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ప్రజా స్వామ్య వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అందుకే భారత్ బంద్ ను దేశవ్యాప్తంగా చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండీ నిజాముద్దీన్,పూలే అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు జలకర బాలస్వామి, బిఆర్ఎస్ పార్లమెంట్ ఇంచార్జ్ నగరి నరేందర్,భారత్ ముక్తి మోర్చా నాయకులు మారెడి మదన్ తదితరులు పాల్గొన్నారు.

## లొద్ది మల్లయ్య దేవస్థాన దర్శన నిమిత్తం అటవీ అనుమతి కొరకు వినతి పత్రం అందించడం జరిగింది.

**అచ్చంపేట (పల్లెవెలుగు దినపత్రిక):** నేడు బజరంగ్ దళ్ అచ్చంపేట ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ %ఐఫ్‌ా% రోహిత్ గోపిడి గారిని కలిసి తొలి ఏకాదశి పర్వదినాన లొద్ది మల్లయ్య దేవస్థాన దర్శన నిమిత్తం అటవీ అనుమతి కొరకు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా భజరంగ్ దళ్ అచ్చంపేట సంయోజక్ శివ చంద్ర గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఏటా తొలి ఏకాదశి పర్వదినాన లొద్ది మల్లయ్య దేవస్థాన దర్శనం చేసుకోవడం ఈ ప్రాంత ప్రజల ఆనవాయితీ %ఁ% సంప్రదాయంగా వస్తుంది, అందుకుగాను ఈ సంవత్సరం ఈనెల 6వ తేదీన తొలి ఏకాదశి పర్వదినాన సందర్భంగా లొద్ది మల్లయ్య దేవస్థానానికి దర్శనం నిమిత్తం అటవీ అనుమతులు ఇవ్వవలసిందిగా %ఐఫ్‌ా% రోహిత్ గోపిడి గారికి వినతి పత్రం అందించడం జరిగింది వారు సానుకూలంగా స్పందిస్తూ తొలి ఏకాదశి సందర్భంగా ఒకరోజు అనుమతి ఇస్తామని, ఈ ప్రాంత ప్రజలు లొద్ది మల్లయ్యను దర్శనం చేసుకోవచ్చని, పర్యాటకులకు అనుమతి లేదని, ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, అభయారణ్యంలో వెలసిన ఈ దేవస్థానానికి తగు జాగ్రత్తలు తీసుకొని, చెట్లను కొట్టకుండా %ఁ% జంతువులకు హాని కలిగించకుండా దర్శనం చేసుకోవాల్సిందిగా వారు సూచించారు,అభయారణ్యంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధం అని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు చందులాల్ చౌహాన్, శివాజీ నరేష్, తిరుపతి, అజయ్ కుమార్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## డ్రోన్ల వినియోగానికి సంఘాలను ఎంపిక చేయాలి :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి జూలై 01 పల్లె వెలుగు ప్రతినిధి:** వ్యవసాయంలో డ్రోన్ల వినియోగానికి సంఘాలను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో రైతు ఉత్పత్తి సంఘాలు, మహిళా స్వయం సహాయక సంఘాలు, సహకార సంఘాలకు డ్రోన్స్ పంపిణీపై వ్యవసాయ, ఉద్యాన, సహకార, డిఆర్డీఓ, నాబార్డ్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించేందుకు డ్రోన్ల వినియోగంపై చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలో పంపిణీ చేసేందుకు 12 డ్రోన్లు అందుబాటులో ఉన్నాయని, వాటిని మండలాల వారీగా ఒక్కో మండలానికి ఒక డ్రోన్ చొప్పున పంపిణీ చేయాలని తెలిపారు. ఇందుకోసం విజయవంతంగా నడుస్తున్న రైతు ఉత్పత్తి సంఘాలు, మహిళా స్వయం సహాయక సంఘాలు, సహకార సంఘాల నుండి సభ్యులను ఎంపిక చేయాలని ఆదేశించారు. ఈ మూడు కేటగిరీల సంఘాలను ప్రామాణికంగా తీసుకుని మండలానికి ఒకటి చొప్పున అన్ని మండలాలు కవరు అయ్యేలా డ్రోన్లు పంపిణీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడీఏ బాబు, ఉద్యాన వనశాఖాధికారి సునీల్ కుమార్, డిఆర్డీఓ బాలకృష్ణ, డీసీఓ వాల్యా నాయక్, నాబార్డు ఈజీఎం చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదేశం ప్రకారం రేషన్ బియ్యం పంపిణీ :జిల్లా అదనపు కలెక్టర్



**భూపాలపల్లి జూలై 01 పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జూన్, జూలై మరియు ఆగస్టు నెలలకు సంబంధించిన ప్రజా పంపిణీ (బియ్యం పంపిణీ) జూన్ మాసంలో ఇవ్వమని ఆదేశించగా, తదనుగుణంగా పంపిణీ చేయడం జరిగినదని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.జయశంకర్ భూపాలపల్లికు సంబంధించి మొత్తం 1,25,588 కార్డుదారులకు గాను 1,08,492 (86.38) కార్డు దారులకు 6356.524 మెట్రిక్ టన్నుల (89.6 %) బియ్యమును పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డులకు సంబంధి%శీ%ఏ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయబడుతుందని మరియు కొత్త కార్డుల జారీ ప్రక్రియ నిరంతర కొనసాగుతుందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాకు సంబంధించి మొత్తము 9,362 దరఖాస్తులను కొత్త కార్డు కొరకు మీసేవ ద్వారా స్వీకరించడం జరిగిందని అన్నారు. అందులో 4,520 కార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన 4,396 లబ్ధిదారులకు కార్డులను మంజూరు చేయడమైనదని మరియు 16,803 దరఖాస్తులను కుటుంబ సభ్యుల చేర్పుల కొరకు స్వీకరించడం జరిగిందని, అందులో 14,377 దరఖాస్తులను మంజూరు చేసినట్లు ఆయన వివరించారు. కొత్త రేషన్ కార్డు జారీ ప్రక్రియలో మధ్యవర్తి లేదా దళారులను ఆశ్రయించకూడదని, ఒకవేళ చట్టవ్యతిరేక పనులు చేసినట్లు గుర్తించిన యెడల, అట్టివారి మీద చట్ట రీత్యా తగిన చర్యలు తీసుకోనబడునని ఆయన తెలిపారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉన్నయెడల సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో కానీ జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయం,కలెక్టరేట్ లో దరఖాస్తు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు.

## మాజీ జడ్పీటీసీ పుట్ట మధు ఆరోపణలు అర్ధరహితం



**భూపాలపల్లి జూలై 01 పల్లె వెలుగు ప్రతినిధి:** మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు దళితుల పట్ల చేసిన తప్పిదాలను కప్పిపుచ్చ కోవడానికి దళితులపై కపట ప్రేమ చూపిస్తున్నారని కాటారం మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో అన్నారు. మంథని నియోజకవర్గంలో పుట్ట మధు తన ఉనికిని కోల్పోవడంతో హైదరాబాద్ కి వెళ్ళి ప్రెస్ మీట్ పెట్టాల్సివచ్చిం దని తెలిపారు. ఈ ప్రాంతం లో జరిగిన హత్యలు రౌడీ రాజకీయం పుట్టమధు ఎమ్మెల్యేగా తన పార్టీ అధికారంలో ఉన్నప్పుడే జరగాయని తెలియజేశారు, దళితులపై కపట ప్రేమ నటిస్తూ దళితులనే హతమార్చిన ఘనత పుట్ట మధుకే దక్కుతుందని,తను దళితుల పక్షాన ఉన్నానంటూ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని,మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తారని, వారికి ఏ సమస్య వచ్చిన క్షణంలో పరిష్కారించి కృషి చేస్తారని, ఈ ప్రాంత అభివృద్ధి పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండి ఆ పనులు చేస్తున్న వ్యక్తి మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మండల స్థాయిలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు పూర్తి అవగాహన లేకుండా తమ నాయకుడు ఏం మాట్లాడిన వత్తాసు పలుకుతూ వ్యక్తిగతంగా మంత్రి శ్రీధర్ బాబుపై అసత్య ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని మరోసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కదారి విక్రమ్, చీటూరి మహేష్ గౌడ్, పసుల మొగిలి, కోడి రవికుమార్, మంత్రి ప్రభాకర్,యూత్ కాంగ్రెస్, మండల నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖ అధికారిగా దురిశెట్టి చంద్రకళ



**ములుగు జూలై 01 పల్లె వెలుగు ప్రతినిధి:** ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి దురిశెట్టి చంద్రకళను నియామకం చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో డీఈవోగా పనిచేసిన పనిచేసిన జి.పాణిని లంచం తీసుకున్న కేసులో జూన్ 16న ఏసీబీ అధికారులు కస్టడీకి తీసుకోవడంతో ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి పోస్టు ఖాళీ ఏర్పడింది. ఈ నేపథ్యంలో హనుమకొండలో జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న డి.వాసంతికి బాధ్యతలు అప్పగించగా ఆమె విధులలో చేరక పోవడంతో ప్రస్తుతం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న దురిశెట్టి చంద్రకళకు ములుగు జిల్లా విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు కలెక్టర్ తెలిపారు.

# రచ్చబండ కార్యక్రమం

బల్మూర్. (పల్లె వెలుగు దినపత్రిక): బల్మూరు మండలం కొండనాగుల గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బల్మూరు మండల అధ్యక్షులు బాలస్వామి యాదవ్ గారు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

**ప్రధాని మోదీ పాలనపై చర్చ** ప్రధాని నరేంద్ర మోదీ గారి 11 ఏళ్ల పాలనలో దేశంలో జరిగిన అద్భుతమైన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా కీలక పథకాలను వివరించారు. బిజెపి పాలనతోనే దేశం సుభిక్షంగా ఉంటుందని ... 11 సంవత్సరాల కాలంలో ప్రధాని నరేంద్ర మోదీ దేశంలో పేద ప్రజల కోసం ప్రారంభించిన కొన్ని ముఖ్య పథకాలను వివరించారు..... 1) ప్రధాన్ మంత్రి అవాస్ యోజన (%ాపీాా) -% పట్టణాలు మరియు గ్రామాలలో పేదలకు ఉచితంగా లేదా తక్కువ ధరకే ఇళ్లు కల్పించే పథకం.

2) ఉజ్వల యోజన %-% పేద కుటుంబాల మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్‌లు అందించడం ద్వారా ఆరోగ్యకరమైన వంట పద్ధతులు ప్రోత్సహించారు. 3) స్వచ్ఛ్ భారత్ అభియాన్ %-% గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో మరుగుదొడ్లు నిర్మించడం ద్వారా పరిశుభ్రతను మెరుగుపరిచారు. 4) జన్ ధన్ యోజన %-% పేదలకూ బ్యాంకింగ్ సదుపాయాలు అందించే ఉద్దేశంతో కోట్లాది మంది బడుగు ప్రజలకు బ్యాంక్ ఖాతాలు తెరిచారు. 5) ఆయుష్మాన్ భారత్ (%ావీ-జీాా) -% పేద కుటుంబాలకు ఉచితంగా వైద్య సేవలు (రూ. 5 లక్షల వరకు) అందించే హెల్త్ ఇన్సూరెన్స్ పథకం. 6) సౌభాగ్య యోజన %-% గ్రామీణ ప్రాంతాల్లో పేద కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు అందించారు. 7) ముద్రా యోజన %-% చిన్న వ్యాపారాలు మరియు స్వయం ఉపాధి కోసం తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వడం. 8) కిసాన్ సమ్మాన్ నిధి %-% చిన్న రైతులకు ప్రతి సంవత్సరం రూ. 6,000 నేరుగా వారి బ్యాంక్ ఖాతాలో జమ చేసే పథకం. 9) డిజిటల్ ఇండియా %-% గ్రామీణ ప్రజలకూ ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్ వంటి సాంకేతిక సేవలు అందించడం ద్వారా వృద్ధి.

10) అంత్యోదయ పథకాలు %-% అత్యంత పేదవారిని లక్ష్యంగా చేసుకుని రేషన్, ఉపాధి, విద్య వంటి రంగాల్లో ప్రత్యేక పథకాలు ప్రారంభించారు. ఇవన్నీ పేదల జీవితాలలో మార్పును తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషించాయని బల్మూర్ మండల్ అధ్యక్షుడు బాలస్వామి యాదవ్ గారు తెలియపరిచారు ఈరోజు ఉదయం కొండనాగుల గ్రామంలో రచ్చబండ కార్యక్రమం లో తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పత్య నాయక్ మండల మాజీ అధ్యక్షులు పెద్ద యాదవ్ గారు జనరల్ సెక్రెటరీ సైదులు గారు. బల్మూరు మండల్ గిరిజన మోర్చా చందు. కోశాధికారి రామాచారి లక్ష్మణ్ బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది గ్రామస్థాయిలో ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలియజేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.



## ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సభను విజయవంతం చేయాలి

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి



వరంగల్ జులై 01 పల్లె వెలుగు ప్రతినిధి: ఈనెల 4న గ్రామస్థాయి నేతలతో హైదరాబాద్ లోని ఎల్బి స్టేడియంలో ఏర్పాటు చేయబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు పిలుపునిచ్చారు. బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం ఓ సిటీ లోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ గ్రామస్థాయి మరియు డివిజన్ స్థాయి కార్యకర్తలతో నేరుగా మాట్లాడాలని ఆలోచనతో నిర్వహించ తలపెట్టిన సభకు ఎఐసిసి అధ్యక్షుడు శ్రీ మల్లికార్జున్ ఖర్గే ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని, ఆ సభను విజయవంతం చేయాలని నాయకులకు మరియు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంటు అసెంబ్లీ నియోజకవర్గానికి ఇన్చార్జిలుగా నియమితులైన టి.పి.సి.సి. ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ,టిపిసిసి ప్రధాన కార్యదర్శులు దుద్దిళ్ల శ్రీనుబాబు,పల్లె శ్రీనివాస్ గౌడ్,మోత్కూరి ధర్మారావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్పొరేటర్లు , కాంటెస్టెడ్ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు కొండ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## దేశానికి స్వాతంత్రం వచ్చి 77 ఏండ్లు గడుస్తున్న దళితుల బతుకులు మారలేదు.



### మారుపాక అనిల్ కుమార్ (డి.హెచ్.పి.ఎస్) దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి.

మంచిర్యాల బ్యూరో జూలై 01, పల్లె వెలుగు మంచిర్యాల జిల్లా, హాజీపూర్ మండలం లోని గుడిపేట గ్రామంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి దేవి పోచన్న, ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు **మాట్లాడుతూ......** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు అంబేద్కర్ అభయహస్తం పేరుతో ప్రతి ఒక్క అర్హులైన దళిత కుటుంబానికి 12 లక్షలు రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలుపరచడంలో విఫలమైందని, గత ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దాదాపు లక్ష కోట్ల రూపాయలు దారి మళ్ళించిందని, నేటి ప్రభుత్వం ఇప్పటికైనా సబ్ ప్లాన్ నిధులు ఇతర రంగాలకు దారి మల్లించకుండా దళితులకే కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. భూమిలేని దళితులందరికీ భూమి కేటాయించాలనీ తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో దళితులకు భూ పంపిణీ చేశారు. ఆ భూములు పదేండ్ల టిఆర్ఎస్ (బీ.ఆర్.యస్) పాలనలో బడా భూస్వాముల చేతుల్లోకి వెళ్లిపోయాయనీ, గతంలో దళితులకు పంచిన భూములను మళ్లీ సర్వే చేసి భూమిలేని దళితులకు భూ పంపిణీ చేయాలని వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ శాతాన్ని పెంచి ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. నేడు దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగాన్ని సర్వనాశనం చేసి ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాలు ఇప్పటికైనా ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లు అమలుపరచాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కార్యదర్శి దేవి పోచన్న మాట్లాడుతూ...... దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలనీ, బిజెపి అధికారంలోకి వచ్చిన పదేళ్ల కాలంలో దళితుల పైన హింస, హత్యలు అత్యాచారాలు, దోపిడీలు, రెట్టింపు స్థాయిలో జరుగుతున్నాయి. కావున దళితులకు ఆర్థిక రాజకీయ సామాజిక హక్కుల పరిరక్షణ సామాజిక న్యాయం కొరకు, కుల వివక్షత కుల నిర్మూలన కొరకు, ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో జాతీయ సమితి సభ్యులు బోయిని అశోక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కే. రాజారత్నం, జిల్లా ఉపాధ్యక్షులు మారుపెల్లి రవి, జిల్లా సహాయ కార్యదర్శి గజ్జల తిరుపతి, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి లక్ష్మణ్, నాయకులు ఐత అబ్రహం, ఐత ఏలియా, పొనగంటి యోసేపు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలు మరియు ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన సదస్సు



ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూలై 1: ఉద్యాన శాఖ మరియు కె.ఎన్ బయోసైన్స్ ఆయిల్ ఫామ్ కంపెనీ వారి అనుబంధంతో నార్లాపూర్ గ్రామము, తాడ్వాయి మండలంలో ఆయిల్ ఫామ్ పంట సాగు విధానం మరియు సబ్సిడీ వివరాల గురించి జిల్లా ఉద్యాన శాఖ అధికారి డి సంజీవరావు గారు గ్రామ రైతులకు క్లుప్తంగా వివరించి, ఒక మనిషి ప్రతిరోజు జీవించడానికి ఫామ్ ఆయిల్ తోడ్పడుతుందని రాష్ట్రంలో మనం వాడుకోవడానికి సరిపడా నూనె ఉత్పత్తి లేదు. భారతదేశంలో 97 లక్షల టన్నుల పామ్ ఆయిల్ ఉత్పత్తి కాగా 259 లక్షల టన్నుల వినియోగం ఉంటుంది.కావున 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేయాల్సిన అవసరం ఉంది. కాబట్టి ఇతర దేశాల నుండి నూనె దిగుమతి చేసుకుంటున్నాము. ఆ దిగుమతి తగ్గించి మన రైతులు ఆయిల్ ఫామ్ పంటలు పండించి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసి ఎక్కువ ఆదాయం పొందడానికి ఆయిల్ ఫామ్ పంట చాలా మంచిదని వివరించారు. అదేవిధంగా రైతులు పండ్లు, కూరగాయలు, సాగుచేసి ఎక్కువ లాభాలు పొందాలని ప్రభుత్వం నుండి అందించే రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ములుగు డివిజన్ ఉద్యాన అధికారి జే శ్రీకాంత్ ఆయిల్ ఫామ్ కంపెనీ ఏరియా మేనేజర్ హేమంత్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ అనిరుద్, ఏఈఓ రాజకుమార్మరియు రైతులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న 7200 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి.

### 72 గం" కళాశాలల బంధును విజయవంతం చేయండి. పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు పి.సికిందర్ పిలుపు.

మంచిర్యాల బ్యూరో జూలై 01 పల్లె వెలుగు మంచిర్యాల జిల్లా కేంద్రంలోనీ, %ాణాఖ%విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని జూలై 2, 3, 4, వ తేదీలలో డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కళాశాల బంద్ పిలుపును విజయవంతం చేయాలని ఈరోజు బందు గోడ ప్రజలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు పి.సికిందర్ మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 7200 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఫీజు రియంబర్స్మెంట్ రాక పేద విద్యార్థులు విద్యకు దూరమైతున్నారని అంతేగాక డిగ్రీ, పీజీ చదువుకున్న విద్యార్థులు పై తరగతికి వెళ్లాలంటే ఇటు ప్రభుత్వ యజమాన్యం అటు ప్రైవేటు యజమాన్యం విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఫీజు మొత్తం కట్టించుకుని ఇస్తున్నారని అందువల్ల ఫీజు కట్టలేని పేద విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని వారు తెలిపారు. రాను రాను ప్రభుత్వాలు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయాలని చూస్తున్నాయని అందులో భాగంగానే ఇటు రాష్ట్ర ప్రభుత్వం, అటు కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను ప్రభుత్వ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే విధంగా పాలన కొనసాగిస్తున్నాయి. పేద విద్యార్థులకు విద్యను దూరం చేయాలనే లక్ష్యంతో పాలకవర్గాలు ఈరోజు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడం లేదని తక్షణమే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.స్.యూ జిల్లా కమిటీ సభ్యులు కార్తీక్ అన్వేష్, తిరుపతి, సిద్దు, అంజి, విద్యార్థులు వైష్ణవి, రాజేశ్వరి, తిరుమల, సింధు తదితరులు పాల్గొన్నారు.ట



## లంచావతారులపై ఏసీబీ దాడులు. ఆరు నెలల్లో 125 మంది అరెస్టు..

హైదరాబాద్ పల్లె వెలుగు ప్రతినిధి : జూలై 1 ) తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ( ఏసీబీ ) జూన్ -2025లో 31 కేసులు నమోదు చేసి, విచారణ చేపట్టింది. వీటిలో 15 ట్రాప్ కేసులు, రెండు ఆదాయానికి మించిన ఆస్తులు ( డి ఎ ) కేసులు, మూడు నేరపూరిత దుష్ప్రవర్తన కేసులు, నాలుగు సాధారణ విచారణలు, ఏడు ఆకస్మిక తనిఖీలు ఉన్నాయని ఏసీబీ వెల్లడించింది. ఈమేరకు జనవరి నుంచి జూన్ వరకు తన అర్ధ వార్షిక రౌండ్ అప్లో ప్రకటించింది. ఇద్దరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, ఒక ప్రైవేట్ వ్యక్తితో సహా 25 మంది ప్రభుత్వ ఉద్యోగులను ట్రాప్ చేసి అరెస్టు చేశారు. తర్వాత వారిని జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. వివిధ విభాగాల ట్రాప్ కేసుల్లో రూ.3.43 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. రెండు డిఎ కేసులలో, .13.50 ?, 5.5.22 5 విలువైన ఆదాయానికి మించి ఆస్తులు బయటపడ్డాయి. ఆర్టీఏ చెక్ పోస్టులు, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలలో నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో, లెక్కల్లో చూపని రూ.2.72 లక్షల మొత్తం బయటపడింది. ఈ సంవత్సరం మొదటి అర్ధభాగంలో, జనవరి-2025 నుండి జూన్-2025 వరకు, బ్యూరో 80 ట్రాప్, ఎనిమిది %ణాా%, 14 నేరపూరిత దుష్ప్రవర్తన, 10 సాధారణ విచారణలు, 11 ఆకస్మిక తనిఖీలు మరియు మూడు వివేకవంతమైన విచారణలతో సహా 126 కేసులను నమోదు చేసింది. అలాగే ఏసీబీ ఎనిమిది మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు లేదా ప్రైవేట్ వ్యక్తులతో సహా 125 మంది ప్రభుత్వ ఉద్యోగులను ట్రాప్ చేసింది. ట్రాప్ కేసులలో రూ.24.57 లక్షల మొత్తాన్ని, వివిధ శాఖలకు చెందిన డిఎ కేసులలో రూ.27.66 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకుంది. జూన్-2025లో, బ్యూరో 11 కేసులను ఖరారు చేసి ప్రభుత్వానికి తుది నివేదికలను పంపింది. ఇంకా, ఈ సంవత్సరం మొదటి అర్ధ భాగంలో జనవరి-2025 నుంచి జూన్-2025 వరకు 129 కేసులను ఖరారు చేసి ప్రభుత్వానికి తుది నివేదికలను పంపింది.




## విపత్తుల పై ప్రజలకు ముందే జాగ్రత్త చర్యలు అవగాహన కల్పించాలి.

### విపత్తుల నేపథ్యంలో ఒక్క ప్రాణ నష్టం జరగకుండా సహాయక చర్యలు చేపట్టుటకు సిద్ధంగా ఉండాలి. ప్రజలకు ముందు జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించాలి. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూలై 1 : విపత్తుల నేపథ్యంలో ఒక్క ప్రాణ నష్టం కూడా జరగకుండా సహాయక చర్యలు చేపట్టుటకు సిద్ధంగా ఉండాలనీ, గోదావరినది, జంపన్న వాగు పరిసర ప్రాంతాల ప్రజలకు ముందు జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జాతీయ విపత్తు ప్రతిస్పందన బృందం (ఎన్డీఆర్ఎఫ్) ను కోరారు. మంగళవారం జాతీయ విపత్తు ప్రతిస్పందన బృందం (ఎన్డీఆర్ఎఫ్) జిల్లా కు విచ్చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని రామప్ప, లక్నవరం సరస్సులు, గోదావరి నది, జంపన్నవాగు నీటి ప్రవాహం గతంలో జరిగిన సంఘటనల గురించి (ఎన్డీఆర్ఎఫ్) బృందం నకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ10 వ బెటాలియన్, విజయవాడ కమాండెంట్ ప్రసన్న కుమార్ ఆదేశాల ప్రకారం ఆర్ ఆర్ సి హైదరాబాద్ నుండి ఇన్స్పెక్టర్ ముకేష్ కుమార్ కమాండర్, ఏ ఎస్ ఐ సుధీర్, హెడ్ కానిస్టేబుల్ జగదీష్ తో 28 మంది ఒక టీం జూలై, ఆగస్టు, సెప్టెంబర్ మూడు మాసంల వర్ష కాలం ముగిసే వరకు జిల్లా లో ఉంటుందని అన్నారు. గోదావరి నది, జంపన్న వాగు పరిసర ప్రాంతాలు ఊరటం, నార్లాపూర్, మేడారం నీటి ప్రవాహ ప్రాంతాలను పరిశీలించి, అకాల వర్షం, విపత్తుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎన్డీఆర్ఎఫ్ బృందం ను కోరారు. ఎన్డీఆర్ఎఫ్ బృందం నకు కావలసిన అన్ని ఏర్పాట్లను సమకూర్చాల్సిందిగా జిల్లా పంచాయతీ అధికారి కి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవ రాజ్, కలెక్టరేట్ డి సెక్షన్ పర్యవేక్షకులు శివకుమార్, ఎన్డీఆర్ఎఫ్ బృందం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎన్.రాంచందర్ రావు



**మల్కాజిగిరి పల్లె వెలుగు 01:** జనసంఘ్ నుంచి భారతీయ జనతా పార్టీ వరకు... అనేక దశల్లో కార్యకర్తల త్యాగాలు, నిరంతర శ్రమ ఫలితంగా బిజెపి దేశంలో అతిపెద్ద, బలమైన పార్టీగా ఎదిగింది. క్రమశిక్షణ, సిద్ధాంతపట్ల నిబద్ధతతో ఈ స్థాయికి వచ్చాం. ఇప్పుడు మనందరి లక్ష్యం %-% బిజెపిని తెలంగాణలో అధికారంలోకి తీసుకురావడం.

**అందుకు ఓ చిన్న ఉదాహరణ....** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలులో బిజెపి ఏర్పడే ముందు, జనసంఘ్ తరఫున ఓ అభ్యర్థి పోటీ చేశారు. ఆయనకు దాదాపు వెయ్యి ఓట్లు వచ్చాయి. ఆ ఎన్నికలో కమ్యూనిస్టు పార్టీ గెలిచింది. అయినప్పటికీ, జనసంఘ్ అభ్యర్థి తరఫున కార్యకర్తలు పార్టీ కార్యాలయం ముందు బాణసంచా కాల్చి సంబరాలు జరిపారు. అప్పట్లో జనసంఘ్ నాయకులని ఆ సంబరాలపై ప్రశ్నించగా "గత ఎన్నికల్లో 300 ఓట్లు వచ్చాయి, ఈసారి వెయ్యి వచ్చాయి. పార్టీ ఎదుగుతోంది. బలోపేతమవుతోంది. అందుకే ఈ ఆనందం అని సమాధానమిచ్చారు. అలాంటి స్థితి నుంచి ఈరోజు బిజెపి తెలంగాణలో 8 మంది లోక్‌సభ సభ్యులు, 8 మంది ఎమ్మెల్యేలు, ఒక రాజ్యసభ సభ్యుడు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్న స్థాయికి ఎదగడం గర్వకారణం. అప్పట్లో బిజెపి అంటే చాలామందికి తెలియని పరిస్థితి. నేను యువమోర్చా కార్యకర్తగా ఉన్నప్పుడు నల్గొండ జిల్లాలో సభ్యత్వ నమోదు కోసం సైకిల్‌పై డబుల్స్ జర్నీ చేసి పార్టీ కోసం పనిచేశాను. విద్యార్థి పరిషత్‌లో ఉన్నప్పుడు హైదరాబాద్ నుంచి బస్సుల్లో కరీంనగర్, మెట్‌పల్లికి వెళ్లి సభ్యత్వ సేకరణ కోసం ప్రయాణించేవాళ్లం బిజెపి ఈ స్థాయికి వచ్చిందంటే, దానికి కార్యకర్తల త్యాగాలు, నాయకుల కృషి, శ్రమ కారణం. డీఎస్పీ రెడ్డి, చలపతి రావు, వి. రామారావు, బండారు దత్తాత్రేయ , విద్యాసాగర్ రావు డాక్టర్ కె. లక్ష్మణ్ , కిషన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేశారు. బిజెపి పార్టీ ఎదుగుదలలో ఇంతమంది రాష్ట్ర అధ్యక్షుల, నాయకుల కృషి, శ్రమ ఉంది.

గత 11 సంవత్సరాలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పరిపాలిస్తోంది. ఆయనతోపాటు అమిత్ షా, జేపీ నడ్డా , బీఎల్ సంతోష్ ఆశీర్వాదం కూడా మనకు లభిస్తోంది. జాతీయ నాయకులతో పాటు, రాష్ట్రస్థాయిలో కిషన్ రెడ్డి, డా. కె. లక్ష్మణ్ , బండి సంజయ్, వంటి నేతల సహకారంతో నాకు ఈ బాధ్యత లభించింది. 14 కోట్ల సభ్యులతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ అయిన బిజెపిలో తెలంగాణ రాష్ట్ర శాఖకు నేను అధ్యక్షుడిగా ఎన్నికవడాన్ని నేను గర్వంగా భావిస్తున్నాను. అయినప్పటికీ, నేను నా మనసులో పార్టీ కార్యకర్తగానే పనిచేస్తాను. బిజెపిలో కలెక్టివ్ లీడర్‌షిప్ ఉంటుంది.

గతంలో నల్లగొండ జిల్లాలో మైసయ్య గౌడ్ అనే కార్యకర్తను నక్సలైట్లు హత్య చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కృష్ణవర్ధన్ రెడ్డి, చంద్రారెడ్డి, నక్సలైట్ల బుల్లెట్లకు బలయ్యారు. నేటి బీజేపీ నాయకులు మనోహర్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, దుగ్యాల ప్రదీప్ కుమార్, ధర్మారావు, నేనూ అందరం కలిసి నక్సలైట్లతో పోరాడి ఏబీవీపీని గెలిపించుకున్నాం. ఉస్మానియా యూనివర్సిటీలో ఏబీవీపీని గొప్ప స్థాయిలో నిలబెట్టడం జరిగింది. బిజెపి అనేది క్యాడర్ బేస్డ్ పార్టీ, మాస్ బేస్డ్ పార్టీ, ఐడియాలజికల్ బేస్డ్ పార్టీ. తెలంగాణలో గోల్కొండ ఖిల్లాపై బీజేపీ జెండా ఎగురవేయాలంటే ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలి. బీజేపీలో కొత్త, పాత అనే తేడా ఉండదు. మన ఇంట్లో బాబు పుట్టినా, పాప పుట్టినా పుట్టినరోజునుంచే వారు కుటుంబసభ్యులవుతారు. అదే బిజెపిలోనూ వర్తిస్తుంది. నది ప్రవహించాలి. కొత్తనీరు రావాలి. కొత్తవాళ్లు, పాతవాళ్లు కలిసి బిజెపిని బలోపేతం చేయాలి. తెలంగాణ యువత రాజకీయాల్లోకి రావాలి. యువతలో ఉన్న చైతన్యాన్ని బిజెపి లోకి తేవాలి. యువకులు, మహిళలు బిజెపి లో చేరాలి. భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయాలి. రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపిని అధికారంలోకి తీసుకురావాలి. బిజెపి వైపు రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయి. పంచాయత్ నుంచి పార్లమెంట్ వరకూ బిజెపి



గెలవాలి. బీఆర్ఎస్ పార్టీ వాట్సాప్ యూనివర్సిటీతో, కాంగ్రెస్ పార్టీ ఫేక్ న్యూస్ యూనివర్సిటీతో ట్రోలింగ్ చేస్తోంది. ట్రోలింగ్ చేసేవారు చేసుకుంటారు. కానీ రాంచందర్ రావు అనే వ్యక్తి సౌమ్యుడు కాదు. 14 సార్లు జైలుకు వెళ్లినవాడిని. సిద్ధాంతం కోసం పోరాడినవాడిని. విద్యార్థుల కోసం లాఠీచార్జ్ లు ఎదుర్కొన్నాను. పోలీసులు చేసిన లాఠీచార్జ్ లో నా చేయి విరిగింది. సిద్ధాంతం కోసం, కార్యకర్తల కోసం త్యాగం చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను. అగ్రెసివ్ అంటే సిద్ధాంతంపై నమ్మకంతో ముందుకు వెళ్లడం. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం చేస్తాం. నేను విద్యార్థి దశ నుంచే అనేక పోరాటాలు చేశాను. అడ్వకేట్ల కోసం, విద్యార్థుల కోసం పోరాడాను. ఇప్పుడు తెలంగాణ ప్రజల కోసం పోరాడతాను. మీరు "నేను సైతం" అనే భావనతో కలెక్టివ్ లీడర్‌షిప్‌లో నన్ను ఆదరించాలి. నా నిర్ణయాలు వ్యక్తిగతంగా ఉండవు. అందరి నిర్ణయాలు తీసుకుని నేను అమలు చేయబోతున్నాను. భారతీయ జనతా పార్టీకి తెలంగాణలో మంచి భవిష్యత్తు ఉంది. కొందరు సోషల్ మీడియాలో బిజెపి పై, నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దమ్ముంటే నన్ను ఎదిరించి పోరాడండి. పేరులేని పేపర్లతో సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారం చేస్తే వారిపై క్రిమినల్ కేసులు వేసి జైలుకు పంపిస్తాం. లీగల్ యాక్షన్ ఉంటుంది. మనమంతా క్రమశిక్షణతో బిజెపిని ముందుకు తీసుకెళ్లాలి. బిజెపి సిద్ధాంతాన్ని ప్రజలలోకి తీసుకెళ్లాలి. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగించాలి. జాతీయ, రాష్ట్ర నేతల మార్గదర్శనంలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తాను.

## అడిషనల్ కలెక్టర్ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ చైర్మన్.



**కేసముద్రం, జులై 01 పల్లె వెలుగు** మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో సోమవారం అదనపు కలెక్టర్(రెవెన్యూ) కే వీరబ్రహ్మ చారి ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించగా, అదనపు కలెక్టర్(రెవెన్యూ) కే వీరబ్రహ్మ చారిని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు దామోదర్, నారాయణపురం గ్రామ మాజీ ఎంపిటిసి దరావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు



**శామీర్‌పేట్ పల్లె వెలుగు 01:** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సి. ఉమా గౌరి గారు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "ప్రతీ ప్రాణం వెనుక ఓ వైద్యుని సేవ ఉంటుంది,వారి నిస్వార్థ కృషికి మనం ఎల్లప్పుడూ రుణపడి ఉండాలి. సామాజిక ఆరోగ్యాన్ని బలోపేతం చేయడంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు, బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాల్లో సేవలందిస్తున్న మా వైద్యుల కృషి అసామాన్యం. వారి సహానుభూతితో కూడిన నిబద్ధత వల్లే మేడ్చల్ జిల్లాలో ఆరోగ్య రంగం ప్రజలకు మరింత దగ్గరైంది . అలాగే, కోవిడ్ వంటి విపత్కర కాలంలో వారు చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, అలాంటి సమయంలో వారు ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించిన తీరు ప్రతి ఒక్కరికి ప్రేరణ. డా. బీసీ రాయ్, చూపిన సేవా మార్గం వైద్యులకి ఆదర్శం. అటువంటి ఆచార్యుల వారసులుగా ప్రతి వైద్యుడు సేవలందించడం గర్వకారణం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కీసర మరియు మల్కాజిగిరి ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారులుగా డా. శోభా రాణి ,మరియు డా. సత్యవతి, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, డా. శ్రీదేవి, డా. మల్లేశ్వరి, డా. గీతా, డా. చంద్రకళా, డా. కౌశిక్ మరియు డా. వినోద్ , ఆరోగ్య సిబ్బంది, డీఎంహెచ్‌వో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ డాక్టర్స్ డే ఘనంగా వేడుకలు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పల్లె వెలుగు 01:** జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా బోడుప్పల్ హెచ్. బి. కాలనీ లో ఉన్న ప్రణయ మిత్ర క్లినిక్ వైద్య బృందానికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి. ఈ సందర్భంగా నిర్మల రెడ్డి మాట్లాడుతు. ప్రతి మనిషికి జన్మనిచ్చేది దేవుడు.మరణంతో పోరాడుతున్న మనిషిని కూడా, బ్రతికించి పునర్జన్మ నిచ్చేవాడు వైద్యుడు మాత్రమే అని అన్నారు.. వైద్యం అంటే కేవలం ఒక వృతి గా కాకుండా మనుషులను బ్రతికించే ఒక మహాశక్తి ..ఎలాంటి అపద సమయం లో అయిన కానీ కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా తమ కుటుంబాలను సైతం పక్కన పెట్టీ ప్రజా శ్రేయస్సు కొరకు కృషి చేసింది కేవలం ఒక డాక్టర్ మాత్రమే. అందుకే మనం డాక్టర్ నీ వైద్యో నారాయణ హరి అని అంటాము..అనంతరం క్లినిక్ లో రోగులకు నిర్మల రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేషంట్స్ కి బ్రెడ్స్ , బిస్కెట్స్ పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా డాక్టర్ హేమ శ్రీనివాస్ ని మరియు హాస్పిటల్ నర్సులను నిర్మల రెడ్డి మరియు వారి స్టాఫ్ నీ ఘనంగా దూసేల్వ తో సత్కరించారు.. ఈ కార్యక్రమంలో శివ కుమార్ ,షాలిని , శిల్ప, ఉన్నారు.

## శ్రీశైలం జలశయానికి లక్ష క్యూసెక్కుల వరద .. ప్రారంభమైన విద్యుత్ ఉత్పత్తి



ప్రాజెక్టు కుడి, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించిన అధికారులు శ్రీశైలం నుంచి సాగర్ కు 58,750 క్యూసెక్కుల నీరు విడుదల

కృష్ణా నది ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో శ్రీశైలం జలాశయానికి వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. జలాశయంలో నీటి మట్టం గంటగంటకూ పెరుగుతోంది. జూరాల నుంచి 1,00,085 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి చేరుతోంది. ప్రాజెక్టు గరిష్ట నీటి మట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం (నేటి ఉదయానికి) 874.30 అడుగులకు చేరింది. మరో 12 అడుగుల మేర నీరు చేరితే ప్రాజెక్టు నిండుకుండలా మారుతుంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలకు గాను 160.52 టీఎంసీలకు నీరు చేరింది. ఈ క్రమంలో ప్రాజెక్టు కుడి, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తిని అధికారులు ప్రారంభించారు. విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 58,750 క్యూసెక్కుల నీటిని దిగువ నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు.

## కేసముద్రం బంద్ ప్రశాంతం... బాధితులకు నోటీసులు అందించిన అధికారులు







**కేసముద్రం, జులై 01( పల్లె వెలుగు :** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వం నిర్మించనున్న 100 ఫీట్ల వెడల్పు రోడ్డు విస్తరణ పనులకు నిరసనగా మంగళవారం కేసముద్రం బంద్ పాటించారు. 100 ఫీట్ల వెడల్పుతో రోడ్డు విస్తరణ చేపట్టడం వల్ల చాలా మంది ఇండ్లు కోల్పోవడమే కాకుండా కొన్ని సంవత్సరాలుగా జీవనాధారం కోసం ఏర్పాటు చేసుకున్న షాపులను కోల్పోయి వీధిన పడాల్సి వస్తుందని బాధితులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రజా శ్రేయస్సుకై 100 ఫీట్లు కాకుండా 60 ఫీట్లతో రోడ్డు విస్తరణ చేపట్టాలని అధికారులు, ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు. కాగా మంగళవారం కేసముద్రం మున్సిపాలిటీ అధికారులు రోడ్డు విస్తరణ వల్ల ఇండ్లు, షాపులు కోల్పోతున్న బాధితులకు నోటీసులు అందజేశారు.

# జిల్లాను బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చి దిద్దుదాం.



### బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ కలిసి పనిచేయాలి. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూలై 1 :** జిల్లాను బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చి దిద్దుటకు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్-11 లో భాగంగా జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూలై 1 తేదీ నుండి 31 వ తేదీ వరకు నెలరోజులు ఈ ఆపరేషన్ ముస్కాన్-11 నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల రోజులు పోలీసు శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, కార్మిక శాఖ, చైల్డ్ హెల్ప్ లైన్, మహిళా సంక్షేమ శాఖ అధికారులు అందరూ సమన్వయంతో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న బాల కార్మికులను, గుర్తించి బాలలను రక్షించాలని, బాలలను పనిలో పెట్టుకున్న యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్మిక శాఖ అధికారులు జిల్లాలోని వివిధ రిస్క్ ఏరియాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో పనిచేస్తున్న బాలలను రెస్కి చేయాలని సూచించారు. విద్యాశాఖ ద్వారా గుర్తించబడిన బడి బయట ఉన్నటువంటి బాలలను గుర్తించి వారిని తక్షణమే పాఠశాలల్లో చేర్పించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పోలీస్ అధికారులు బాలల పరిరక్షణ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రతిరోజు గుర్తించబడిన హాట్స్పాట్లను సందర్శించి బాలలను బాల కార్మికులను రిస్కీ చేయాలని బాలలను పనిలో పెట్టుకున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జిల్లాలో గర్భిణీ స్త్రీలందరూ హాస్పటల్లోనే ప్రసవం అయ్యేలాగా తగిన చర్యలు తీసుకోవాలని, ప్రసవమైన ప్రతి శిశువును అందరు అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని జిల్లాలో ఎలాంటి బాలల అమ్మకానికి అక్రమ దత్తతకి తావు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి రవీందర్ మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా జిల్లాలో రెండు సబ్ డివిజన్లో వారీగా రెస్క్యూ టీమ్లను ఏర్పాటు చేశామని, ఆ రేస్కీ టీములలో పోలీసు చైల్డ్ వెల్ఫేర్ కార్మిక శాఖ ఇతర అధికారులు ప్రతిరోజు రెస్క్యూలో పాల్గొంటారని అన్నారు. 14 సం.ల లోపు పిల్లలు ఏ పనిలో ఉన్నా, అలాగే 15-18 సం.ల లోపు పిల్లలు ప్రమాదకరమైన పనిలో ఉన్నట్లయితే తప్పనిసరిగా వారిపై కేసులు పెట్టడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి తులా రవి మాట్లాడుతూ రెస్కి చేసిన ప్రతి బాలబాలికలను తక్షణమే వారి అవసరాలను బట్టి బాలల సంక్షేమ సమితి ముందు హాజరు పరిచి బాలల సంక్షేమ సమితి ఆదేశాల మేరకు ఆయా బాలలను వసతి గృహాలకు తరలించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఇటుకబట్టీలు, భవన నిర్మాణ రంగం, ఇతర వ్యవసాయ కార్యకలాపాల్లో బాలలు పనిచేయడానికి అవకాశాలున్న ప్రాంతాలను గుర్తించడం జరిగిందని అన్నారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్ మాట్లాడుతూ ములుగు జిల్లా లో గతంలో ప్రత్యేక ఆపరేషన్ లో భాగంగా సంరక్షించిన పిల్లల వివరాలను వివరించారు, రెస్క్యూటీలో పాల్గొనే అధికారులు వివిధ మండలాలలో ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా రెసిపీ చేసిన బాలలను పునరావాస కేంద్రాలకు తరలించడం, బాలల తల్లిదండ్రులను గుర్తించి వారికి అప్పగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాల్ రావు, జిల్లా హార్టికల్చర్ అధికారి సంజీవరావు, సర్వ శిక్ష అభియాన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజు, అగ్రికల్చర్ ఆఫీసర్ సురేష్ కుమార్, ఏ హెచ్ టి యు సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, ములుగు ఏటూరునాగారం సబ్ డివిజనల్ టీం సబ్ ఇన్స్పెక్టర్లు కానిస్టేబుల్ లు, జిల్లా బాలల ప్రదర్శన విభాగం సిబ్బంది, సి హెచ్ ఎల్ కోఆర్డినేటర్ అబ్బెనవేని నరేష్, చైల్డ్ లైన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నారాయణపురం లో రైతుల రిలే నిరాహారదీక్షలు ప్రారంభం.

**కేసముద్రం, జులై 01( పల్లె వెలుగు** కేసముద్రం మండలం లోని నారాయణపురం గ్రామంలో రెవెన్యూ అధికారులు చేపట్టిన ఎంజాయ్మెంట్ సర్వే ప్రకారం రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను అందజేయాలని కోరుతూ మంగళవారం గ్రామంలోని బొడ్రాయి కేంద్రంలో రైతులు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. రైతు భరోసా, రైతు భీమా లాంటి పథకాలతో లబ్ది పొందుతున్న రైతులు సంబరాలను చేసుకుంటుంటే నారాయణపురం గ్రామ రైతులు మాత్రం పట్టాదారు పాసుపుస్తకాలు లేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేకపోతున్నారని నారాయణపురం గ్రామ మాజీ ఎంపీటీసీ ధరావత్ రవి నాయక్ అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మి పతి, నర్సింహ రెడ్డి, అమరేందర్ రెడ్డి, చుక్కారెడ్డి, వెంకట్ రెడ్డి, భీమా, సురేందర్, దేవా, వీరన్న, శంకర్, హేమ్లా, రమేష్, సంపత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కేశవ రెడ్డి, రత్నమా చారి, శ్రీను, లాలు, వెంకన్న, దిలీప్ రెడ్డి, పద్మ, అనిత, రాధ, రఘునమ్మ, సరోజన, వసంత, రజిత, సుజాత, స్వప్న, సులోచన, సోమనర్సమ్మ, సాలమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com